# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 241 | జూలై 02, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




# వారికి ఛాన్స్ లేనట్లే!

- మంత్రివర్గంతో పాటుగా టీపీసీసీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన ఏఐసీసీ ఫోకస్
- అయిదు రోజుల ఢిల్లీ పర్యటన లో భాగంగా పార్టీ అగ్రనాయకత్వంతో రేవంత్ సుదీర్ఘంగా చర్చలు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశలు
- ఎవరికి మంత్రి దక్కేదీ సంకేతాలు ముందే అందించిన రేవంత్

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మంత్రివర్గ విస్తరణ జరగనుంది. ఈ మేరకు కసరత్తు మొదలైంది. మంత్రివర్గంతో పాటుగా టీపీసీసీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన ఏఐసీసీ ఫోకస్ చేసింది. అయిదు రోజుల ఢిల్లీ పర్యటన లో భాగంగా పార్టీ అగ్రనాయకత్వంతో రేవంత్ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి పదవుల

## గవర్నర్ ను కలిసిన సిఎం రేవంత్ రెడ్డి

### కేబినెట్ విస్తరణ నేపథ్యంలో గవర్నర్ ను కలిసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జూలై 1 : కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ ను సోమవారం కలుసుకున్నారు. రాజ్ భవన్ లో ఆయనని కలుసుకున్నారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉ ండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గత వారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు .రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు. ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్ కు వివరించారని తెలుస్తోంది. చర్చల సందర్భంగా నామినేటెడ్ ఎంఎల్ సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్ఎస్ నాయకులు శ్రవన్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు.

## దేశవ్యాప్తంగా అమల్లోకి కొత్త నేర న్యాయ చట్టాలు

### న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ చిరు వ్యాపారిపై మొదటి ఎఫ్ఐఆర్ నమోదు

న్యూఢిల్లీ జూలై 1 : బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు ముగింపు పలుకుతూ వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేర న్యాయ చట్టాలు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్) చట్టాలను తీసుకువచ్చారు. ఈ క్రమంలో కొత్త చట్టాల కింద తొలి కేసు నమోదయింది. అదికూడా దేశ రాజధానిలోనే కావడం గమనార్హం.న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ చిరు వ్యాపారిపై గత అర్ధరాత్రి ఎఫ్ఐఆర్ నమోదయింది. పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా.. ఆ? వ్యాపారి రోడ్డు మీద గుట్కా, వాటర్ బాటిల్స్ అమ్ముతూ వారికి కనిపించాడు. దీంతో దుకాణం రోడ్డుగా అడ్డంగా ఉన్నదని, దానిని తీసేయాలని ఆ వ్యాపారికి చెప్పారు. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ అతను వినకపోవడంతో భారతీయ న్యాయ సంహిత క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 ప్రకారం.. కమలా మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదుచేసినట్లు పోలీఉలు తెలిపారు. నిందితుడిని బీహార్‌లోని పాట్నాకు చెందిన పంకజ్ కుమార్‌గా గుర్తించారు. ఈ సెక్షన్ ప్రకారం.. రోడ్లను ఆక్రమించడం, తద్వారా ప్రమాదాలకు కారణం కావడం లాంటి చర్యలు నేరంగా పరిగణించి జరిమానా విధిస్తారు. జరిమానా రూ.5 వేల వరకు ఉంటుంది.





## కవితకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు

### బెయిల్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్ : బీఆరెస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టయిన కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో వేసిన రెండు బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. ట్రయల్ కోర్టు తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించడంతో కవిత తరుపున న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో కవిత బెయిల్ పిటీషన్ పై మే28న విచారణ పూర్తయింది. తీర్పును రిజర్వ్ చేసింది. నేడు తీర్పు వెలువరించింది. మహిళను అందులో తాను శాసనమండలి సభ్యురాలిగా ఉన్నందున తనకు బెయిల్ ఇవ్వాలని ఆమె హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు కూడా కవిత బెయిల్ ను తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కల్వకుంట్ల కవిత మూడున్నర నెలల నుంచి తీహార్ జైలులో ఉన్నారు. ఈ ఏడాది మార్చి 15వ తేదీన కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. కవిత వేసిన రెండు బెయిల్ పిటీషన్లను హైకోర్టు తిరస్కరించింది. కవిత ఓ ప్రముఖ వ్యక్తి అని, ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశముందని, ఆమె ఢిల్లీ లిక్కర్ కేసులో సౌత్ గ్రూప్ నుంచి కీలక నిందితురాలిగా ఉన్నారని దర్యాప్తు సంస్థల తరపు న్యాయవాదులు వాదించారు. వారి వాదనతో ఏకీభవించిన కోర్టు కవితకు బెయిల్ నిరాకరించింది.

## విద్యార్థులకు కనీస సదుపాయాల కొరత

ఉన్నత చదువులు చదివి.. జీవితంలో ఉత్తమంగా ఎదగాలన్న ఆశలు, ఆశయాలతో విశ్వవిద్యాలయాలకు వస్తున్న విద్యార్థులకు కనీస సదుపాయాల కొరత పరీక్ష పెడుతోంది. పీజీ పట్టాలు పొందే సంగతేమో గాని.. సురక్షితంగా బయటపడితే చాలన్నట్లుగా కొన్ని వర్సిటీల్లోని హాస్టళ్లలో పరిస్థితి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఎప్పుడు ఏ ఫ్యాన్ ఊడి నెత్తి పగలగొడుతుందో.. పైకప్పు పెచ్చు పైనపడుతుందోనన్న భయం విద్యార్థులను వెంటాడుతోంది.

## నీట్ యుజి సవరించిన ర్యాంకుల జాబితా విడుదల

న్యూఢిల్లీ జూలై 1 : వైద్య ప్రవేశ పరీక్ష నీట్ యుజికి చెందిన సవరించిన ర్యాంకుల జాబితాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) సోమవారం ప్రకటించింది. మే 5వ తేదీన జరిగిన నీట్ యుజి పరీక్షకు సంబంధించి ఆరు పరీక్షా కేంద్రాలలో పరీక్ష ఆల్యంగా ప్రారంభం కావడంతో సమయాన్ని కోల్పోయిన అభ్యర్థులకు పరిహారంగా కొన్ని గ్రేస్ మార్కులను కలిపిన ఎన్‌టిఎ తరువాత వాటిని రద్దు చేసింది. ఆ అభ్యర్థులకు తిరిగి పరీక్ష నిర్వహించిన అనంతరం సవరించిన ర్యాంకుల జాబితాను ఎన్‌టిఎ ప్రటించినట్లు అధికారులు సోమవారం తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జూన్ 23న ఏడు కేంద్రాలలో మరోసారి పరీక్షను ఎన్‌టిఎ నిర్వహించింది. మొత్తం 1,563 మంది అభ్యర్థులలో కేవలం 48 శాతం మంది మాత్రమే రెండోసారి పరీక్షకు హాజరయ్యారు. 1,563 మంది అభ్యర్థులలో 813 మంది పరీక్షకు హాజరయ్యారని, మిగిలిన అభ్యర్థులు గ్రేస్ మార్కులు లేకుండా తమకు మొదట వచ్చిన ర్యాంకులనే కోరుకున్నారని అధికారులు తెలిపారు.

## హెూంమంత్రిగా సీతక్క?

### పలువురి మంత్రులశాఖలు సైతం మారే అవకాశాలు



హైదరాబాద్ జూలై 1 : త్వరలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆయన సోమవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురి మంత్రులశాఖలు సైతం మారే అవకాశాలున్నాయన్నారు. సీతక్కకు హెూంమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు. రాజగోపాల్‌రెడ్డి, దానం నాగేందర్, నిజామాబాద్ నుంచి ఒకరికి మంత్రివర్గంలో స్థానం లభించే అవకాశం ఉందన్నారు. రాజకీయాలు



## బిజెపి, ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

న్యూ డిల్లీ జూలై 1 : లోక్ సభలో బిజెపి, ప్రధాని మోడీపై కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారని మండిపడ్డారు. అల్లర్లతో మణిపుర్ అట్టుడికిపోయినా.. ఇప్పటివరకు ప్రధాని మెడీ వెళ్లలేదని.. అక్కడ తన కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసిందని చెప్పారు. మణిపూర్ ను బిజెపి పట్టించుకోవడం లేదని.. మోడీ ఒక్కసారి మణిపూర్ వెళ్లండని రాహుల్ అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదని. ప్రొఫెషనల్ పరీక్ష అయిన నీట్ ను కమర్షియల్‌గా మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రామజన్మభూమి బిజెపిది కాదని ప్రజలు మెసేజ్ ఇచ్చారుఅయోధ్య ప్రజలను మందిరం దగ్గరకు కూడా రానివ్వలేదుఅయోధ్య ఎయిర్ పోర్టు కోసం ప్రజల భూములు లాక్కుకున్నారు.అయోధ్య మందిరం ప్రారంభానికి కార్పొరేట్ పెద్దలకు మాత్రమే ఆహ్వానం అందించారుఅదానీ ఆదేశాల మేరకు మోడీ పనిచేస్తారువ్యాపారవేత్తలకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారు.. రైతులకు కూడా మాఫీ చేయొచ్చు కదా?రైతులను భయపెట్టి నల్ల చట్టాలు తెచ్చారు.700మంది రైతులు చనిపోయారుబిజెపి హిందువులకు వ్యతిరేకంబిజెపి జమ్మూకాశ్మీర్ ను మూడు ముక్కలు చేసిందిబీజేపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయిబిజెపి ఆధేశాలతో సీబిఐ, ఇడీ.. ప్రతిక్షాలను వేధిస్తున్నాయితప్పుడు కేసులతో విపక్ష నేతలను జైల్లో పెడుతున్నారునా ఎంపి పదవి, ఇంటిని లాక్కుకున్నారుఇడి నుంచి 55 గంటల విచారణ ఎదుర్కొన్నారుకేంద్రం ఆదేశాలతోనే నన్ను టార్గెట్ చేశారుఅధికారం కంటే నిజం గొప్పదివిపక్షంలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.

## మట్టి మీద కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 1): నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మట్టిమద్దే కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందారు. తల్లి గొడుగు పద్మ (26) ఇద్దరి కూతుర్లు పప్పీ(6) వసంత (6), కుమారుడు విక్కీ మృతి చెందారు. తండ్రికి గాయాలు కాగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందాడంతో వనపట్ల విషాదం నెలకొంది.

## విద్యుత్ షాక్ కు గురై ఎద్దు మృతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 1): నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం బలన్ పల్లి గ్రామంలో రైతు మేకల బీరయ్య కు చెందిన ఎద్దు ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి విద్యుత్ శాఖ గురై మృతి చెందింది. ఎద్దు విలువ 60,000 రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం సహాయం అందించే ఆదుకోవాలని రైతు బీరయ్య కోరుతున్నారు. వ్యవసాయ పనులు చేసుకునే సమయంలో ఎద్దు మృతి చెందడంతో రైతు ఆవేదన చెందుతున్నాడు. ఆర్థిక సహాయం అందించే ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.


## ప్రజా సేవలో మరో ముందడుగు వేస్తున్న ఎంపీపీ గారు

### - పెద్ద కొత్తపల్లి ఎంపీపీ సూర్యప్రసాద్ గౌడ్



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పేదల పెన్నిధి, బడుగు,బలహీన వర్గాల ఆశ్యజ్యోతి,నిరంతరం ప్రజా సేవ కోరే మన అన్న, పెద్దకొత్తపల్లి మండల ఎంపిపి లిసూర్య ప్రతాప్ గౌడ్ జులై 2వ తేదిన,తన వంతు సహాయం గా ,తన స్వంత ఖర్చు లతో మండలంలోని అన్ని గ్రామల పారిశుధ్య కార్మికులకు,బట్టల పంపిణీ కార్యక్రమం అదేవిధంగా దివ్య,వికలాంగులకు మూ డు చక్ర, ల వాహనాలను పంపిణీ కార్యక్రమం చేయనున్నారులిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సార్ హాజరు కానున్నారు, కావున ప్రతి ఒక్కరు, అనగా,మండలంలోని లిఅన్ని గ్రామల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, చైర్మన్ లు,మండల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొని విజయవంతం చేయగలరని మనవి

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాందాస్ గౌడ్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 01: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో చాట్లపల్లి మల్లేశం (58) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గత 10 రోజుల క్రితం మరణించాడు.విషయం తెలుసుకున్న వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, వార్డు సభ్యులు చాట్ల పల్లి బాల్ నర్సయ్య,కొండ గాలేష్,నాయకులు ర్యాకం యాదగిరి,లక్ష్మయ్య,యువకులు మల్లేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.


## విద్యార్థులకు కనీస సదుపాయాల కొరత

ఉన్నత చదువులు చదివి.. జీవితంలో ఉత్తమంగా ఎదగాలన్న ఆశలు, ఆశయాలతో విశ్వవిద్యాలయాలకు వస్తున్న విద్యార్థులకు కనీస సదుపాయాల కొరత పరీక్ష పెడుతోంది. పీజీ పట్టాలు పొందే సంగతేమో గాని.. సురక్షితంగా బయటపడితే చాలన్నట్లుగా కొన్ని వర్సిటీల్లోని హాస్టళ్లలో పరిస్థితి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఎప్పుడు ఏ ఫ్యాన్ ఊడి నెత్తి పగలగొడుతుందో.. పైకప్పు పెచ్చు పైనపడుతుందోనన్న భయం విద్యార్థులను వెంటాడుతోంది.

# డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 1): ప్రజాసేవ పరమావధిగా రాజకీయంగా ప్రజలకు సేవలు అందిస్తూ వృత్తి పరంగా వైద్యుడిగా పేదలకు వైద్యం అందిస్తూ ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి డాక్టర్ అనురాధ ప్రజలకు సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే దంపతులకు డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో పుట్టి చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలలో, వసతి గృహాల్లో, చదువుకుంటూ ఉన్నత చదువులు చదివి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ కోర్స్ పూర్తి చేసుకుని, ఎమ్మెస్ సర్జన్ గా డాక్టర్ గా గుర్తింపు పొంది నల్లమల ప్రాంతాన్ని రాష్ట్రస్థాయిలో నిలిపిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులకు దక్కిందని అన్నారు. సాదాసీదాగా ఎమ్మెల్యేగా ప్రజా పాలనలో ప్రజా వైద్యుడిగా ప్రజా నాయకుడిగా గుర్తింపు పొంది ప్రజల మన్నలను అందుకున్నారు. నల్లమల ప్రాంతంలోని అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామంలో జన్మించిన డాక్టర్ వంశీకృష్ణ అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత చదువులతో పేదలకు వైద్యుడిగా ప్రజాసేవలో అభివృద్ధి నాయకునిగా ముందుకు సాగుతున్న నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఒకరికొకరు తోడుగా ఉంటూ నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ నిబద్ధత కలిగిన కుటుంబంగా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయాల్లో ఎమ్మెల్యేగా గెలిచి నలమల ప్రాంతాన్ని అనేక అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళుతున్న ఘనత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులకు దక్కుతుందని, ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచి మరోసారి నల్లమల ప్రాంత ప్రజల కు ప్రజా వైద్యం చేయడం కోసం ఉచిత సర్జికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్యం సేవలందిస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులకు మరోమారు శుభాకాంక్షలు తెలిపారు

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉ



ండాలంటూ భగవంతుడు వారికి మరింత శక్తి అందించాలని కోరుకుంటూ ప్రజా సేవలో నల్లమల ప్రాంతం మీ నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందాలని సాగునీరు పరిశ్రమలు, విద్య, వైద్యం, రావడంలో విజయవంతం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమానులు కోరుకుంటున్నారు.

# కెనాల్ల మరమ్మతు పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వర్షాకాలం సీజన్ను దృష్టిలో ఉంచుకొని పోలికేపహాడ్ మెయిన్ కెనాల్ తోపాటు బుద్ధారం కుడి ఎడమ కాలువల్లో భారీ ఎత్తున పేరుకుపోయిన మట్టి, కంప చెట్లను తొలగించి పాడైపోయిన బ్యాంకింగ్ ను బాగు చేయిస్తున్నారు. రోడ్ల డైవర్షన్ వద్ద పైప్ లైన్లను సైతం ఏర్పాటు చేస్తున్నారు ఈ కెనాల్లను బాగు చేయించడంతో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట, వనపర్తి, పెద్దమందడి ఖిల్లా ఘనపురం, మండల పరిధిలోని గ్రామాలకు నిరాటగంగా సాగునీరు అందుతుంది వర్షభావ పరిస్థితులు, గత ప్రభుత్వ ముందు చూపు లేని బాధ్యత రహిత పనుల వలన రిజర్వాయర్లలో నీరు వృధా అవ్వడంతో అన్నదాతల పంటలకు సరిగా నీరు అందక ఇబ్బంది పడ్డారని అలాంటి పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తకుండా ఉండేందుకు ముందుచూపుగా మరమ్మతు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు రైతుల ఇబ్బందుల తెలిసిన వ్యక్తి వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం హర్షించదగ్గ విషయమని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని



ముందుచూపుగా కెనాల్లా మరమ్మత్తులు చేపట్టడం రైతులకు ఉపయోగకరమని ఆనందం వ్యక్తం చేశారు గతంలోనూ కేవలం 40 రోజుల్లో బుద్ధారం కెనాల్ పనులను పూర్తి చేసి కృష్ణ జలాలను అన్నదాతలకు అందించిన ఘనత మన ఎమ్మెల్యే దని వారు గుర్తు చేశారు


# వనపర్తి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో గల నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### - డాక్టర్లు నిల్ పేరుకే 100 పడకల హాస్పిటల్ కనీస సౌకర్యాలు నిల్




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలో గల 100 పడకల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో పేషెంట్కుగాని, ఔట్ పేషెంట్స్లోని కనీస సౌకర్యలు లేక పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హాస్పిటల్కు అత్యంత అధునాతనమై పెద్ద భవనము ఉన్నాకూడా అందులో కనీస సౌకర్యాలు లేవు. ముఖ్యంగా ప్రతి విభాగంలో వుండాల్సిన డాక్టర్లు లేరు. 100 పడకల హాస్పిటల్ కు కేవలం, ఒకరు, ఇద్దరు డాక్టర్లచే నెట్టుకొస్తున్నారు. ఉన్న వారిలో కూడా ఒకరు లాంగ్ లీవ్పై వెళ్ళారు. దీనితో పేషెంట్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేరుకే 100 పడకల హాస్పిటల్ కానీ చిన్న చిన్న చికిత్సలు కూడా చేయకుండా వచ్చిన బాధితులను మహబూబ్నగర్, హైదరాబాద్లకు రెఫర్ చేస్తున్నారు. దీనితో ఇట్టి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్కు " రెఫర్ హాస్పిటల్" అని కూడా అంటున్నారు. ఈ హాస్పిటల్లో గైనకాలజీ, రేడియాలజీ, సి. యం. ఓ. కన్సల్టన్సీ, జనరల్ మెడిసిన్ విభాగాలలో డాక్టర్లు లేనందున బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు పేషెంట్సు, పేషెంట్స్ బంధువులకు కనీసం కూర్చోవడానికి కుర్చీలు, బెంచీలు, మంచినీరు తదితర సమస్యలు చాలా ఉన్నాయి. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లోని సమస్యలపట్ల ప్రజా ప్రతినిధులు కూడా తీవ్ర నిర్లక్ష్యంగా వున్నందున సమస్యలు మరింత పెరుగుతున్నవి. కావున తమరైనా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతాపార్టీ వనపర్తి పట్టణ శాఖ డిమాండ్ చేస్తున్నది. లేనిచో ఇట్టి సమస్యల పరిష్కారానికై ధర్నాలు చేపడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఓ బిసిమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం ,జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, ఓ బి సి మోర్చా జిల్లా నాయకులు ఓం ప్రకాష్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, బక్క శీను, ఎస్సీ మోర్చా నాయకులు నరసింహ, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ లక్ష్మన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసినా నూతన ఎస్ ఐ లక్ష్మన్



తెలంగాణ కెరటం జులై 01 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది : జగిత్యాల జిల్లా దర్మపురి నియ్జెజక వర్గం దర్మారం నూతన ఎస్ ఐ గా ఉద్యోగబాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ లక్ష్మన్ సొమవారం ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను దర్మపురి క్యాంప్ కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మ్మెక్క అందించారు ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ లక్ష్మన్ కుమార్ నూతన ఎస్ ఐ కి కృతజ్ఞతలు తెలిపారు

## చెగ్యాం ముంపుబాదితులు ప్రభుత్వ విప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



తెలంగాణ కెరటం జులై 01 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామ ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపుబాదితులకు పరిహారం అందలేదని ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ తో కలిసి జిల్లా కలేక్టర్ సత్యప్రసాద్ ను కలిసి పరిహారం అందివ్వాలని వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెష్ పార్టి అద్యక్షులు శైలెందర్ రెడ్డి మాజీ సర్పంచ్ చెన్న పున్నం ఎంపిటీసి తిరుపతి గ్రామస్తులు ఉన్నారు

# భూంపల్లి నూతన ఎస్ఐ గా వి. హరీష్ గౌడ్



సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: భూంపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టిన వి. హరీష్ గౌడ్, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, గారిని కలిసి పూల మొక్కను అందజేశారు.

## సన్ రిచ్ చిన్న పిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణంలో సన్ రిచ్ చిన్నపిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, కౌన్సిలర్లు చంద్రపు కొండల్ రెడ్డి,చింతల యాదగిరి,బొర్ర అనిల్, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్,మహంకాళి దేవస్థాన డైరెక్టర్ చింతల రాములు ,శ్రీశైలం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాప్ యాదగిరి, చింతల రాములు, కౌన్సిలర్ సుందర్ సింగ్, ఆస్పత్రి డాక్టర్ చరణ్, డాక్టర్. డాక్టర్ సంతోష్ కుమార్, డి ఎన్ బి ఆక్టరీ, రవితేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యధాచ్ఛగా మైనర్ అబ్బాయిలతో అక్రమకలప రవాణా పట్టించుకోని అధికారులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై01): నారాయణపేట వికారాబాద్ జిల్లా సరిహద్దు అయినటువంటి దేవర్.పసాల్ వాద్ గ్రామం మీదుగా అక్రమ కలప యధాచ్ఛగా మైనర్ అబ్బాయిలతో అక్రమ రవాణా చేయిస్తున్న కలప వ్యాపారస్తులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు అవగాహన లేని మైనర్ అబ్బాయిలతో ట్రాక్టర్ నడిపిస్తున్నారు ఆక్రమకలప మాఫియా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలిని ప్రజలు కోరుతున్నారు.



## మతిస్థితం సరిగా లేక ఊరి

**- వేసుకొని యువకుడు ఆత్మహత్య**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి క్రైమ్ న్యూస్ జులై 1: కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కు చెందిన జోగిపేట రంజిత్ రెడ్డి (25) కి మతిస్థితం సరిగ్గా లేక ఏ పని చేయకుండా గ్రామంలో జాలిగా తిరిగేవాడు తరచూ ఇంట్లో గొడవలు పడుతూ ఉండేవాడు రంజిత్ రెడ్డి తో బిజీ పోయిన తల్లిదండ్రులు వేరే అద్దేళ్లు కిరాయికి తీసుకొని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో రంజిత్ రెడ్డి దూలానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడి తండ్రి బాల్రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంపత్ తెలిపారు.

## కల్లేపల్లి కళాకారునికి మహా నంది అవార్డు ప్రధానం



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 01 : దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు 2024 సందర్భంగా సోమవారం కరీంనగర్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక అను జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ(తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, తమిళనాడు, కర్ణాటక)ఆధ్వర్యంలో “కళారంగంలో రంగస్థలి కళాపోషకులు” అన్నాజి సత్తయ్య పంతులు, బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామ నివాసికి మహానంది అవార్డు ప్రధానం చేశారు. గత 35 సంవత్సరాలుగా శ్రీశ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర, చిరుతల రామాయణం,రేణుకా ఎల్లమ్మ దేవి చరిత్ర మొదలగు అనేక రంగ స్థల నాటకాలు తన వందలాది శిష్యులకు నేర్పించి కళలు ప్రదర్శింప చేసినందుకు, కళా రంగంలో చేసిన విశిష్ట సేవలకుగాను గుర్తించి ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు పొందటం పట్ల అన్నాజి సత్తయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్.పి. శ్రీమతి సిహెచ్. సింధు శర్మా ఐ.పి.ఎస్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1: కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( జులై 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ మేడం గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. జిల్లా పోలీసు ఉన్నత అధికారి, కామారెడ్డి జిల్లా

### ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించి పేద ప్రజలకు అండగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిది: సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది గురించి ఆరా తీశారు. సరైన సమయానికి సిబ్బంది వైద్యులు హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అవసరమయ్యే మందులు ఇతర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక

**- అధ్యక్షులు తెడ్ల చిన్న రాములు ముదిరాజ్**

**- ఉపాధ్యక్షులు గడ్డం రమేష్ ముదిరాజ్**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి: అన్నారం గ్రామంలో ముదిరాజ్ సంఘంలోని ఎవరికి ఎ ఆపద వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధ్యక్షులు అధ్యక్షులుగా తెడ్ల చిన్న రాములు ముదిరాజ్ అన్నారు ముదిరాజ్ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఈ సందర్భంగా అన్నారు ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకువస్తే నా సాయశక్తుల పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు గడ్డం రమేష్ ముదిరాజ్ కమిటీ మెంబర్స్ చాట్ల బాల్ నర్స్ ముదిరాజ్ కుక్కల రాజ్యం ముదిరాజ్ (చెట్టు కింద) కుక్కల రాజు ముదిరాజ్ జలగడుగుల దేవరాజ్ ముదిరాజ్ జలగడుగుల నర్సింలు ముదిరాజ్ పడిగెల దేవరాజు ముదిరాజ్ వీరబోయిన నర్సింలు ముదిరాజ్ సున్నపు రాములు ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు



చాట్ల లక్ష్మణ్ ముదిరాజ్ వీరబోయిన సత్యం ముదిరాజ్ చాట్ల లింగం ముదిరాజ్ పడిగెల సత్యరాజ్ ముదిరాజ్

# ఒకే కుటుంబానికి చెందిన తల్లి కూతుళ్ళు ఆత్మహత్యాయత్నం

తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) జులై 02: కాగజ్ నగర్ : మండలంలోని గజ్జిగూడలో నిత్యం మద్యం తాగుతూ భార్య పిల్లలతో పాటూ గ్రామస్తులతో గొడవలు పడుతున్న భర్త వేధింపులు తాలలేక భార్య, పిల్లలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం సాయంత్రం కాగజ్‌నగర్ మండలంలోని గజ్జిగూడ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు, రూరల్ సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం... గజ్జిగూడ గ్రామానికి చెందిన చిలుకూరి ప్రతాప్ కు భార్య, నలుగురు కూతుళ్లున్నారు. నిత్యం తాగి భార్యతో గొడవ పడే వారు, సోమవారం ఉదయం కూడా ఇదే వ్యవహారం జరుగటంతో సాయంత్రం పొలం వద్దకు భార్య అనిత(55) కూతుళ్లు లక్ష్మి(21), రమ్య (16), ఐశ్వర్య(14)లను తీసుకెళ్లింది. జీవితం పై విరిక్తి చెంది పొలంలోనే ఉన్న ఎండోసల్ఫాన్ మందును సేవించారు. అపస్మారక స్థితిలో పడి ఉండటంతో అక్కడే ఉన్న వ్యవసాయదారులు, గ్రామస్థులు హుటాహుటిన కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. నలుగురికి వైద్య చికిత్సలు అందించారు. కాగా,



లక్ష్మి, రమ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు డాక్టర్లు పేర్కొన్నారు. ఈ విషయమై రూరల్ సీఐ అల్లం రాంబాబును వివరణ కోరగా గజ్జిగూడకు చెందిన ప్రతాప్ భార్యతో తరుచూ గొడవపడుతుండే వారని, తీవ్ర మనోవ్యధకు గురైన భార్య అనిత, కూతుళ్లతో సహా ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టినట్టు వివరించారు. ప్రసాద్ పై గతంలో హత్యాయత్నం కేసు నమోదైందని వివరించారు. ఇటీవల బెయిల్ పై వచ్చినట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రతాప్ ను అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు.

# టీ వై జె ఎఫ్ ఆత్మీయ సభ విజయవంతం






తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిది: మెదక్ జిల్లా టీ వై జె ఎఫ్ జర్నలిస్టుల ఆత్మీయ సభతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, మండలాల నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు. టీ వై జె ఎఫ్ సంఘం ఎప్పుడు ప్రజా సమస్యల మీద ఫోకస్ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు తెలిపారు. ఈ యూనియన్లో ఉన్న ప్రతి జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ప్రతి పిల్లలకు ప్రభుత్వం తరపున 50 శాతం రాయితీ కల్పించే విధంగా ఉన్నత విద్యకు మెదక్ జిల్లా డి ఈ ఓ తో మాట్లాడి విద్యా సంవత్సరానికి ముందుగానే టీ వై జె ఎఫ్ యూనియన్ జర్నలిస్టుల పిల్లలకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ టీ వై జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చాపల సత్యం, రాష్ట్ర శాఖ అధికారి ఎల్ మమత, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ టీ వెంకటేశం, మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదనా చారి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడి ప్రవీణ, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నాలా చెరువు నరేందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు జగ్గముకుందం వివిధ మండలాల అధ్యక్షులు, ఇతర జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని స్కూల్ బస్సులను సీజ్ చేయండి

**- ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్.**




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లాలో స్కూల్ బస్ ఫిట్నెస్ పై రవాణా శాఖ అధికారులు దృష్టి సాదించాలని ఆర్టీవో ఆఫీస్ లో జిల్లా రవాణా శాఖ అధికారి మానస కి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ... ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు మద్యం సేవించి విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్నారని తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులను తరలించే బస్సుల సామర్థ్యం పక్కాగా ఉండేలా చూడాలని ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే సీస్ చేయడంతో పాటు విద్యా సంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు అనుభవం, ఆరోగ్యంగా ఉండేవారిని తీసుకోవాలని, విద్యార్థుల భద్రత, రక్షణ ను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు, స్కూల్ బస్సులోను ఫిట్నెస్ గా ఉండే బస్సులోనే నడపాలని అన్నారు.స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ తో పాటు ఇన్సూరెన్స్,పర్మిట్ డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్,ఫైర్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సీట్లకు మించి విద్యార్థులు ఎక్కువగా ఉండకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీట్ల పరిమితికి కాకుండా విద్యార్థులను తరలిస్తే ప్రైవేటు స్కూల్ బస్సులను నిలిపివేసి అక్కడికక్కడే రోడ్లపై ఆందోళనలు నిర్వహిస్తామని ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలకు ఎస్ఎఫ్ఐ నేతలు హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి జిల్లా కమిటీ సభ్యులు భరత్,సాయి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా హనుమంత్ భరత్ రామ్.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: మెదక్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండాల లక్ష్మీనారాయణ, మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సమక్షంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మందపురం సతీష్ పటేల్,భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యవర్గంలో భాగంగా మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హన్మంత్ భరత్ రామ్ (నర్సాపూర్) ని నియమించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా నాయకులు, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దళితులకు కేటాయించాలి



తెలంగాణా కెరటం బీమెట్పల్లి ప్రతినిధి జూలై 01: స్వాతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించిన రోజు నుండి, కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి మరియు పురోగతికి దళితులు, మైనార్టీలు చాలా కృషి చేసారని, మొన్నటి పార్లమెంట్ మరియు అసెంబ్లీ ఎలక్షన్లో కూడా తమ మార్క్ చూయించే విధంగా మెట్పల్లి పట్టణంలో ఇంద్రనగర్ నుండి అత్యధిక ఓట్లతో కాంగ్రెస్ పార్టీ కి సపోర్ట్ చేశామని, అధికారం వున్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీతోనే 40 సంవత్సరాలుగా ఉన్నామని చెప్పుకొచ్చారు సీనియర్ కాంగ్రెస్ దళిత నాయకులు.... కావున మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దళితులకు కేటాయించాలి అధిష్టానానికి కోరారు.... కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుమరియు కుల పెద్ద మనుషులు,పొట్ట రాజేశ్వర్, దయ్య నందయ్య, సోమిడి రాజయ్య, మరియు, మెట్పల్లి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిడి శివ కుమార్, గోరుమంతుల మారుతీ, పొట్ట ప్రేమ్,కోల ప్రశాంత్,నేరెళ్ల నరేష్,అమ్ముల పవన్ పాల్గొన్నారు

## పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు పై దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజావాణి లో వివిధ సమస్యలపై ప్రజలు అందిన దరఖాస్తులు స్వీకరించి పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రధాన ధ్యేయమని తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని లేనిపక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు-53, డబుల్ డబుల్ బెడ్ రూమ్ కింద కోసం-17, పింఛన్లు 36,ఉపాధి ఉద్యోగ అవకాశాలు-5 ఇతర సమస్యలు-96 మొత్తం-197 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంకిత స్వచ్ఛంధ సంస్థ పరిగి సీఐ శ్రీనివాస్ సార్ అధ్వారంలో



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 1: పరిగి మండలం కాళ్ళా పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు కిట్స్ ( బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు ) పంపిణీ కార్యక్రమానికి, పరిగి సిఐ శ్రీనివాస్,మాజీ జడ్పీటిసి సభ్యులు చంద్రయ్య, ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటయ్య, జర్నలిస్ట్ ఆంజనేయులు, ఎమ్మార్పి శ్రీశైలం, సంస్థ సిబ్బంది అనంత్, రవి, గ్రామస్థులు పాల్గొన్నారు...

# మృతులకు 4 లక్షల నష్టపరిహారం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 1): నాగర్? కర్నూల్? మండలం పరిధిలోని వనపట్లలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి ఇంటి పైకప్పు కూలి ఒకే కుటుంబానికి చెందిన తల్లి, పిల్లలు నలుగురు మృతి చెందగా, నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ యజమాని భాస్కర్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరామర్శించారు. భాస్కర్ ను ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

భాస్కర్ ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వనపట్ల గ్రామానికి చెందిన భాస్కర్ భార్య గొడుగు పద్మ (26), ఇద్దరు కూతుళ్లు తేజస్విని(6) ఆదివారం కురిసిన వర్షానికి అర్ధరాత్రి ఇంటి పైకప్పు కూలీ అక్కడికి అక్కడే మృతిచెందారని, కుటుంబ యజమాని భాస్కర్ కు గాయాలతో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పరంగా మృతులకు 4 లక్షల నష్టపరిహారాన్ని అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భాస్కర్ కు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో మరమ్మతుల కావలసిన వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఇతర వైద్యులు, ఆర్డీవో, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 1: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో సోమవారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్లం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ అబ్దుల్ సమద్ డాక్టర్ అర్జున్, డాక్టర్ పూజ మరియు విశ్రాంత వైద్యులు డాక్టర్ అచ్యుతం, డాక్టర్ సుందర్ రాజ్ ,డాక్టర్ శంకర్లను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్లం లైన్స్ క్లబ్ కార్యదర్శి మరీ గల వేణు, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కిషన్ సభ్యులు పుట్నాల లక్ష్మీనారాయణ దన్నారపు సంతోష్, బెజగం శేఖర్, పడేగేల విజయ్ కుమార్, రమణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 1): ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 78 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు.

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు సంబంధం లేదు.

**- వందల ట్రాక్టర్ల పొలాలకు మట్టి తరలిస్తున్న ఆరోపణ.**
**- రైతుల కులాలకు పొలాలకు కులాలకు వచ్చింది కాంట్రాక్టర్ జవాబు.**
**- మల్లెచెరువును సందర్శించిన ఎమ్మార్వో రజని కుమారి ఇరిగేషన్ ఏ ఈ కుశల్,**
**- చెరువులలో అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారుల హెచ్చరిక.**
**- మట్టి తరలింపు పై కాంగ్రెస్ నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం మల్లెచెరువులో నుండి కొందరు కాంట్రాక్టర్లు తాసిల్దార్ రజనీకుమారి, ఇరిగేషన్ ఏ ఈ కుశల్ కుమార్ వద్ద అనుమతి తీసుకొని అవసరమున్న రైతుల పొలాల్లోకి తరలించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని మెదక్ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అండదన్నలతోని మట్టి తరలింపు జరుగుతుందని కొందరు ఆరోపించడంపై స్పందించిన రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెచెరువు వద్దకు వెళ్లి కాంట్రాక్టర్ను పిలిచి ఇరిగేషన్ %ఖువ%కుమార్ ను ఎవరు ఇచ్చారు. అని అంటూ కొందరు మట్టి కోసం దరఖాస్తులు చేసుకున్నారని జరిగిందన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఎలాంటి ప్రమేయం లేదని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఎవరైనా ఎమ్మెల్యే పేరు తీస్తే వారి తటా తీస్తామని హెచ్చరించారు. అలాగే తోడేలు కుంట కబ్జాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుంట దగ్గరకు వెళ్లి పరిశీలించారు మొరంపోసి పెద్ద మడులు తయారుచేసి కబ్జా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంలో వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఈ విషయం అధికారులు నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రామాయంపేట తహసిల్దార్ రజని కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఇరిగేషన్ ఏఈ కుషల్ కుమార్, టి పి సి సి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, లింగారెడ్డి, వెంకు గారి శ్రీధర్ రెడ్డి, దోమకొండ వెంకటేష్, శీలం శ్రీనివాస్ రెడ్డి, లంబాడ హక్కుల పోరాట సమితి నాయకుడు సురేష్ నాయక్ తోపాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులను చూసి కన్నీరు పెట్టిన విద్యార్థులు

**- విద్యార్థులను హత్తుకుని కన్నీరు పెట్టిన ఉపాధ్యాయులు**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 01: ఉపాధ్యాయులు ఇక్కడే అయితే ఎక్కడైనా బడిలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తే వారికి సన్మానం చేయడం, ఆరోజు వరకు తమ బాధను వెళ్లగక్కడం సహజంగా చూస్తుంటాం. అయితే ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకోవడం వారి మధ్య ఉన్న గొప్పతనాన్ని గుర్తుచేసింది. సార్ మీరు ఎక్కడికీ పోవద్దు మాతోనే ఉండాలి మాకు మిరే పాఠాలు చెప్పాలి.. మీరులేని ఈ బడికి మేము రాం అంటూ బదిలీపై వెళ్తున్న కొంతమంది ఉపాధ్యాయులను పట్టుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ పాఠశాలలో 123 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంచార్జి హెచ్ఎం సందిటి సులోచన, ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, గొంటి బుచ్చయ్య, అక్కెనపల్లి ఇంద్రసేన రెడ్డి, ఉప్పల భాస్కర్, కామిడి రత్నమాల, పనిచేస్తున్నారు. వీరిలో ఒక్క టీచర్ మెడిచెల్మి అయోధ్య కు ప్రమోషన్ రావడంతో అదే పాఠశాలలో హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టారు. మిగతా అందరూ ఎనిమిది సంవత్సరాల కాలపరిమితి దాటడంతో ఇక్కడ పనిచేస్తున్న టీచర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీపై వెళ్లాల్సి ఉంది. గత ప్రభుత్వం ప్రమోషన్లు బదిలీలు చేపట్టకపోవడంతో ఆగిపోయింది. నేటి ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ ప్రారంభించడంతో ఎనిమిదేళ్లకు పైగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీలు అయ్యారు. ఇన్నేళ్లుగా పిల్లలు, వారి తల్లిదండ్రులతో ఆప్యాయంగా మెదులుతూ పిల్లలు బడికి రాకుండా మానేస్తుంటే వారి ఇళ్లకు వెళ్లి నచ్చచెప్పి తీసుకువచ్చేది. బడిలో విద్యాబుద్ధులు నేర్పుతూ, మధ్యాహ్న భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిండంతోపాటు విద్యార్థులకు క్రీడలు, పాటలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నవోదయ, మోడల్ స్కూల్ పరీక్షలు రాయించడం, పాఠశాల విద్యా కమిటీ సమావేశంలో ప్రత్యేక శ్రద్ధ వహించి సుమారు 50 మంది పేరెంట్స్ ను హాజరు పర్చడం గొప్ప విషయంగా భావించవచ్చు. పాఠశాల సమయానికి మించి అదనంగా పాఠాలు బోదిస్తూ గ్రామంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై పాఠశాలను అభివృద్ధి చేయడంతో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను కొనిస్తుండేవారు. ఈ క్రమంలో టీచర్లు బదిలీ అవుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న పాఠశాల విద్యార్థులంతా వారి దగ్గరకు వెళ్లి సార్ మీరు పోవద్దూ, మీరు వెళ్తే మేము బడికి రాలేమంటూ దుఃఖసాగరంలో మునిగిపోయారు. పిల్లలు తనపై పెంచుకున్న ప్రేమకు ఉపాధ్యాయులు కన్నీళ్లు పెట్టుకున్నారు. విషయం తల్లిదండ్రులకు తెలియడంతో వారంతా బడికి చేరుకున్నారు. పిల్లలు టీచర్ల ను తలుచుకుంటూ రోదిస్తున్న తీరు చూసి తల్లిదండ్రులు సైతం కన్నీళ్లు పెట్టుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు విద్యార్థులకు చేసిన సేవలను గుర్తు చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.

# పట్టణంలోని కస్నోనికుంట కబ్జా.. కాంగ్రెస్ నాయకుల ఆరోపణ.






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్ వెనక ఉన్న కస్నోనికుంటను ఓ బడ రాజకీయ నాయకుడు కబ్జా చేశాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, లింగారెడ్డి, వెంకు గారి శ్రీధర్ రెడ్డి, దోమకొండ వెంకటేష్, శీలం శ్రీనివాస్ రెడ్డి, లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు సురేష్ నాయక్ ఆరోపించారు. కబ్జాకు గురైనకాస్నోనికుంట పై వెంటనే అధికారులు చర్యలు తీసుకొని హద్దులు వేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలోని చిన్న కుంటలతో పాటు మండల పరిధిలో అనేక కుంటలు అక్రమాలకు గురైతున్నట్లు వారు తెలిపారు .

ఈ భూ బకాసురులను వెంటనే అధికారులు చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం భూ బకాసురులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వెళ్లి తహసిల్దార్ రజనీకుమారికి వినతి పత్రం అందజేశారు.

# మూడు ట్రాక్టర్ల ఇసుక వేలం



Highest bidder is1) Sri. Hanamanthreddy R/o Pitlam Village for the amount of Rs.1900/-tractor No TS-04-UD-9600 , highest bidder is Sri.SriRamulu the tractor No. TS-17-E-0027 amount of Rs.1700/- highest bidder is Sri. Gyaneshwara Rao R/o Pitlam Village for the Amount 1700/- and the Tractor No TS-16-eK-4405.

The above said both highest bidders has been remitted the auction amount in the Tahsildar Walta Account No.044910011106425 Rs.1900/- Rs.1700/- Rs.1700/-

తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి, జూలై 1: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ఇటీవల పోలీసులు పట్టుకున్న మూడు ట్రాక్టర్ల ఇసుకను వేలం వేసినట్లు మండల తాసిల్దార్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి ట్రాక్టర్ఇసుకను హనుమంతరావు వేలంపాటలో 1900 రూపాయలకు, రెండవ ట్రాక్టర్ ఇసుకను రాములు 1700 రూపాయలకు, మూడవ ట్రాక్టర్ ఇసుకను 1700 రూపాయలకు వేలంపాట ద్వారా వారు దక్కించుకున్నట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. వేలంపాట ద్వారా వచ్చిన రూపాయలను వాల్టా అకౌంట్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.

## మరో మూడు యూనివర్సిటీల వీసీలు రాజీనామా

ఏపీలో మరో మూడు యూనివర్సిటీల వీసీలు రాజీనామా చేశారు. తాజాగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ బాబ్జీ, కాకినాడ జేఎన్టీయూ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు, కడప అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ఆంజనేయ ప్రసాద్ రాజీనామా చేశారు. తమ తమ రాజీనామాలను గవర్నర్ నజీర్‌కు పంపారు. తమ రాజీనామాలను ఆమోదించాలని కోరారు.

# ఉద్యోగ విరమన అబినంధన సభ కార్యక్రామాంలో పాల్గొన్న పట్లోల్ల.అనుపమ సంజీవ రెడ్డి -శాసనసభ్యులు ఖేడ్





తెలంగాణ కెరటం: మనూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 1: నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం లోని బోరంచ గ్రామం లో గల ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడు శ్రీమతి శ్రీ కక్కెరవాడ విరమని అంజి రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ వేడుకల్లో పాల్గొన్న డా. పట్లోల్ల అనుపమ సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం వారు శ్రీమతి శ్రీ కక్కెరవడ విరామని అంజి రెడ్డి ని శాలువాతో అభినదనం తెలియజేయడం జరిగింది మరియు ఎంఎల్ఏ మాట్లాడుతూ నేను కూడా చదువుకున్నది మొదటగా ఈ స్కూల్ లోనే ఈ య్నెక్క పాఠశాల నీ నేనెప్పుడూ నా జ్ఞాపకాలను మరచిపోను మరియు మ ప్రభుత్వం ముఖ్యంగా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుంది మా యొక్క ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉంటుంది మరియు త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది మరియు పాఠశాలో ఎలాంటి సమస్యలు ఉన్న మ దృష్టికి తీసుకొనిరండి మేం కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తం ఆ సమస్యలను పరిస్కరిస్తం అని ఎమ్మెల్యే మాట్లాడారు మరియు వారి వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంజీవ రెడ్డి మరియు ఉపాధ్యాయులు. విద్యార్థులు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్ బొజి రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు మన్మథకిషోర్. వెంకట్ రావు. సాయి బాబా ఉపాధ్యాయులు. మరియు దీపక్ రెడ్డి యువ నాయకులు మరియు పలు గ్రామాల స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# అమ్మ పేరిట మొక్క కార్యక్రమం ఘనంగా నిర్వహణ

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నుంచి జయంతి వరకు వారోత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయం లో సమావేశం మరియు అమ్మ పేరిట మొక్క అనే కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి అయిన నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అమ్మ పేరిట మొక్క అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఎండ లక్ష్మీనారాయణ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్ రెడ్డి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గోడ రాజేంద్ర,పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్,నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు ,బిజెపి రాష్ట్ర నాయకుడు రాగి రాములు, సభ్యుడు రఘువీరా రెడ్డి ,సతీష్ పటేల్, వీణ సంఖ్య యాదగిరి, కాశీనాథ్ , సుభాష్ గౌడ్ ,మెదక్ అసెంబ్లీ బిజెపి ఐటి ,ఎస్ఎం కన్వీనర్ వెంకట్ గౌడ్, మెదక్ టౌన్ ప్రెసిడెంట్ నాయిని ప్రసాద్ హవేలీ ఘన్పూర్ మండల ప్రెసిడెంట్



రంజిత్ రెడ్డి, మెదక్ మండల ప్రెసిడెంట్ ప్రభాకర్, చిన్న శంకరంపేట మండల ప్రెసిడెంట్ పోగుల రాజు, నిజాంపేట్ మండల ప్రెసిడెంట్ చంద్రశేఖర్,పాపన్నపేట మండల ప్రెసిడెంట్ కొండ రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 3న అత్యవసర మహాజన సభ సమావేశం..

**– రైతు భరోసాపై రైతులు సలహాలు సూచనలు ఇవ్వాలి..**

**– సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి..**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 01: తెలంగాణ ప్రభుత్వం,జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ఈనెల 3న బుధవారం అత్యవసర మహాజన సభ సమావేశం చిగురుమామిడిలో నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటలకు చిగురుమామిడి రైతు వేదికలో మహజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సభలో ఎజెండా అంశంగా రైతు భరోసా(రైతు బంధు)పై రైతుల నుండి సలహాలు, సూచనలను స్వీకరించి,సంబంధిత అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమణారెడ్డి కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల ఎంపీపీ, ఎంపీటీసీలు



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 01: రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను చిగురుమామిడి మండలం ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిశారు.కొద్ది రోజుల్లో జరిగే జడ్పిటిసి,ఎంపీపీ,ఎంపిటిసిల పదవి విరమణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా గద్దెను మంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు.ఎంపీపీ,ఎంపీటీసీ సభ్యులను మంత్రి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ బీసీ రాజిరెడ్డి,ఎంపిటిసి పైసరు జమున రాజేష్, మిట్టపల్లి మల్లేశం,అందే స్వప్న, మెడబోయిన తిరుపతి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 01: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన పాలే యాదమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించింది.విషయం తెలుసుకున్న మర్కుక్ మండల జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ సోమవారం రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం గత సంవత్సరం రోడ్ ప్రమాదంలో గాయపడ్డ కీర్తి కనకయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, వార్డు సభ్యులు కొండ గాలేష్,నాయకులు ర్యాకం యాదగిరి,కొండ యాదగిరి,పాలే నాగరాజు,ద్యాకం బాల్ నర్సయ్య, ఎలిమల రాజు,యువకులు మల్లేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండలం హైదర్ గూడ గ్రామానికి చెందిన కేషమైన ఆండాలు తనకు 2003 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన మహేష్ తో అందరి సమక్షంలో వివాహం జరిగిందని మాకు ఒక పాప ఒక బాబు ఉన్నారని గత 03 సంవత్సరాల నుండి నన్ను నా భర్త అదనపు కట్నం కోసం వేదిస్తున్నాడని మా పాప తన భర్త దగ్గరనే ఉన్నదని తాను తన బాబుతో తూప్రాన్ లో కిరాయికి ఉంటున్నామని మా తల్లితండ్రులు భూమి ఇస్తామని అన్నారని అయినా కానీ వినడం లేదని తనని మానసికంగా శారీరకంగా వేదిస్తూ అదనపు కట్నం తేవాలని అంటున్న నాభర్త పై చట్టపరమైన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని చిన్న తూప్రాన్ సి.ఐకి సూచనలు చేయటం జరిగింది. అలాగే శివంపేట మండలం లింగోజీగూడ గ్రామానికి చెందిన దొంతి సుజాత మా మామగారు గ్రామంలో విఆర్ఏ విదులు నిర్వహిస్తుండే వాడని ఆయన తర్వాత మా పెద్ద కుమారుడు విఆర్ఏ విదులు నిర్వహించేవాడని ప్రస్తుతము రికార్డు సహాయకునిగా పని చేస్తున్నాడని మా పాలివారు మాకు రావాల్సిన భూమి భాగం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తు పట్టా భూమి దున్నుతున్నారని కావున వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని శివంపేట ఎస్.ఐ కి సూచనలు చేయటం జరిగింది.

# కళ్యాణాలక్ష్మి మరియు షాది ముభరఖ్ చెక్కులను అందించిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి





తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 1: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపెట్ మండలలకి చెందిన 29 మంది కళ్యాణాలక్ష్మి లబ్ధిదారులకు మండల కార్యాలయంలో చెక్కులు అందించిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతు చెక్కులు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి అభినందనలు తెలిపారు . లబ్ధిదారులు ఏ ఒక్కొరికి ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ఎవరైనా అడిగితే నా వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు ఎమ్ ఆర్ ఓ లకు మరియు సిబ్బంది కూడా కళ్యాణాలక్ష్మి అప్లై చేసే ఆఫీసులో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పనీ చేయాలని ఆదేశించారు అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ మా ప్రభుత్వం ధరణి ప్రక్షాళన చేపట్టింది కాబట్టి ప్రతి ఒక్క పేదవాడికి ముందున్న విధంగా వారి బూములను వారికే వచ్చేటట్టు చేయాలి అధికారులకు ఆదేశించారు మరియు పొడుబుముల సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతున్నాను అన్నారు అనంతరం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ముఖ్యంగా క్యాస్ట్.సర్టిఫికెట్ మరియు ఇన్కమ్. సర్టిఫికెట్ బర్త్.సర్టిఫికెట్ లను తొందరగా వచ్చే విధంగా చూడాలని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పటు మండల ఎం ఆర్ ఓ .మరియు మండల అధ్యక్షులు మధుసూదన్ సంగమేశ్వర్ సెట్.నారాగౌడ్ పెరుమాళ్ గౌడ్ సత్యనారాయణ మాజీ సర్పంచ్.సంతు సేట్.సాయి రెడ్డి.వివిధ మండల మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డబ్బులు వాటా అడిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం.

**– రైతులకు పోవలసిన మట్టి మధ్య దళారులు దోస్తుంటే ఆపాము.**

**– నిజ నిరూపణకు మహంకాళి అమ్మ గుడి వద్ద తడి బట్టలతో సిద్ధంగా ఉండాలి.**



తెలంగాణ కెరటం, మెదక్ మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు వినయ్ సాగర్, చిలుక స్వామి, మాట్లాడుతూ. స్వచ్ఛందంగా రైతులకు సన్న కారు రైతులకు పోవాల్సిన చెరువులో మట్టి మధ్య దళారులు దోచుకుంటూ అమ్ముకుంటున్నారని విషయాన్ని తెలిసి మేము అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్నదని విలేకరులకు సోమవారం తెలియజేయడం జరిగింది. సోమవారం పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి అల్లాడి వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు, చిలుక స్వామి, వినయ్ సాగర్ విలేకరులకు బహిరంగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ కారు, చిన్న కారు రైతులకు పోయాల్సిన చెరువులో మట్టిని మధ్య దళారులు ఏదో ఒక పేరు పెట్టి వ్యాపారంగా మారుస్తున్నారని తెలుసుకొని తాము దీన్ని బహిర్గతం చేసామన్నారు. కానీ నిజాన్ని ఓర్చుకోలేని వారు మాత్రం తాము వ్యాపారంలో వాటా అడిగామని పదివేల రూపాయలు అడిగామని చిల్లరగా మా పేర్లు వెల్లడించడం సిగ్గుచేటు అన్నారు. ఈ రెండు ఆరోపణలపై ఏమి ఆధారాలు ఉన్నాయో తీసుకొని వచ్చి మా అంకాలమ్మ గుడి వద్ద మంగళవారం బహిరంగ చర్చకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు దీనికి మేము సిద్ధంగా ఉన్నామని మాపై ఆరోపణలు చేసిన వారు కూడా సిద్ధంగా ఉండాలని వారిని మని చేశారు దీనిపై ప్రమాణాలకు సిద్ధం కావాలని వారు డిమాండ్ చేశారు నీతి నిజాయితీ ఉంటే తడి బట్టలతో గుడి ముందు ప్రదక్షణ చేసి దీనిపై వివరణ ఇవ్వాలని వాడుకోరారు.

# ప్రజా సేవలో మరో ముందడుగు వేస్తున్న ఎంపీపీ

**– పెద్ద కొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పేదల పెన్నిధి, బడుగు,బలహీన వర్గాల ఆశ్యజ్యోతి,నిరంతరం ప్రజా సేవ కోరే మన అన్న, పెద్దకొత్తపల్లి మండల ఎంపిపి లిసూర్య ప్రతాప్ గౌడ్ జులై 2వ తేదిన,తన వంతు సహాయం గా ,తన స్వంత ఖర్చు లతో మండలంలోని అన్ని గ్రామల పారిశుద్ధ్య కార్మికులకు,బట్టల పంపిణీ కార్యక్రమం అదేవిధంగా దివ్య,వికలాంగులకు మూ డు చక్ర, ల వాహనాలను పంపిణీ కార్యక్రమం చేయనున్నారులిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సార్ హాజరు కానున్నారు, కావున ప్రతి ఒక్కరు, అనగా,మండలంలోని లిఅన్ని గ్రామల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, చైర్మన్ లు,మండల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొని విజయవంతం చేయగలరని మనవి

# విషాదం.. బాణసంచా పేలి ఐదేళ్ల బాలుడు మృతి

ఇండియా 20 వరల్డ్ కప్ గెలుచిన సందర్భంగా జరుపుకున్న సంబరాలు మధ్యప్రదేశ్‌లో ఓ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. జబల్‌పూర్‌లో కొందరు పిల్లలు రోడ్డుపై స్టీల్ గ్లాస్‌లో బాంబును అమర్చి పేల్చారు. అది కాస్త ముక్కలై ఒక గ్లాస్ ముక్క అక్కడే ఉన్న ఐదేళ్ల బాలుడు దీపక్ ఠాకూర్ కడుపులో గుచ్చుకుంది.
వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం జిల్లా నుంచి 27 మంది ఎంపిక



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: రాష్ట్రంలోని ఆయా క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంపిక పరీక్షలో నారాయణపేట జిల్లా నుంచి 29 మంది ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్ తెలిపారు. ఎంపికైన వారు ఈనెల 11,12 రెండ్రోజుల్లో హకీం పేట క్రీడా పాఠశాలలో నిర్వహించే ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు. 11న ఉదయం అక్కడికి వెళ్లి రిపోట్ చేయాలని పేర్కొన్నారు. వీరిలో 18 మంది బాలురు ,11 మంది బాలికలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన వారు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఎన్ .మహిత (మద్దూరు) ,ఎం. సాయి ప్రవళిక (పెద్దాపూర్ ), కే.హయతి (నారాయణపేట) ,ఉడత శ్రీవల్లి (దామరగిద్ద), వి.శ్రీలక్ష్మి (ఉజ్జల్లి ), జే .అనిత (ఉజెల్లి), కే.భ్రమరాంబిక( ఉ జ్జల్లి ), పి .అభిజ్ఞ (మక్తల్) ,సత్తి సారిక (దామరగిద్ద) జ్యోతి మీనన్ (నర్వ), సింధు(మక్తల్) ఎంపికయ్యారు. బాలుర విభాగంలో భాగంలో డి లింగప్ప. (మక్తల్) కే.పవన్ కుమార్ (ఉజ్జల్లి) ,రాజేష్ ( జక్లేర్ ) బి. అర్జున్ (ఉజ్జల్లి )టి. విశ్వనాథ్ ( జక్లేర్ ) ,బి. అరవింద్ (మక్తల్), సి. మోహన్ (బాపనపల్లి), జి. వికాస్ (మల్కాజ్ గిరి), డి. అభినవ్ సాయి (మద్దూర్) ,ఎం అఖిల్ (జక్లేర్ ), పి. ఆంజనేయులు (ఉజ్జల్లి) ,జి సంతోష్ (బాపనపల్లి) , యూ.శ్రావణ్ కుమార్(మక్తల్), ఏ.సాయికిరణ్ (జాజాపూర్), జి.రోహిత్ (గుండు మాల్), జి. మణికంఠ (ఉ జ్జల్లి), యశ్వంత్ గౌడ్(మాగనూర్), తిరుమలేష్(మాగనూర్) ఎంపికయ్యారు. వీరు ఎంపికల కోసం విద్యార్థి సంబంధించిన బోనా ఫైడ్, ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్, 3వ తరగతి ప్రగతి పత్రం, 5 ఫోటోలు తీసుకుని ఉదయం 7 గంటల వరకు హకీం పేట క్రీడా పాఠశాల వద్ద హాజరు కావాలని కోరారు.
శెట్టి వెంకటేష్, నారాయణ పేట

# మన చరిత్ర గురించి తెలుసుకోవాలి

**– గ్రంథావిష్కరణ సభలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, కళలు, భాష, సాహిత్యం మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న గ్రంథాల పరంపరలో సోమవారం నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం ఆవిష్కృతమైంది. సిఎన్ఆర్ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రసంగిస్తూ నారాయణపేట జిల్లా తెలంగాణలో చరిత్ర, సంస్కృతి పరంగా విలక్షణమైందని,దీన్ని విద్యార్థుల నుంచి పెద్దల వరకు అందరూ తప్పక అధ్యయనం చేయాలని సూచించారు.నారాయణపేట జిల్లాలో భాష, సాహిత్యం, కళా రంగాలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలైన పెద్దలు1943 సంవత్సరంలో నెలకొల్పిన సారస్వత పరిషత్తు 80 ఏళ్ళుగా తన కృషిని కొనసాగిస్తున్నదని తెలిపారు. తెలంగాణ 33 జిల్లాలు ఏర్పాటైన తర్వాత ప్రతి జిల్లాకు ఆ జిల్లా సమగ్ర సంపుటాలను అందించేందుకు ప్రణాళిక ప్రారంభించామని, ఇప్పటికీ 19 జిల్లాల సమగ్ర సంపుటాలు ఆవిష్కృతమయ్యాయని వివరించారు. సాహితీవేత్త డాక్టర్ ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి పాలమూరు జిల్లా సంస్థానాల సాహిత్య పోషణ గురించి సోదాహరణంగా వివరించారు.సిఎన్ఆర్ ద్వారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులునారాయణ గౌడ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ గ్రంథానికి వ్యాసాలు సమకూర్చడంలో విశేషంగా కృషిచేసి ఇటీవల దివంగతుడైన తాటి నర్సప్పకు సభ శ్రద్ధాంజలి ఘటించింది. నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం కోర్ కమిటీ సభ్యులు తాటి కృష్ణ సభను నిర్వహించగా కోర్ కమిటీ సభ్యులు రామ్మోహన్రావు,జి. కురుమన్న యాదవ్ లతోపాటు వ్యాసాలు అందించిన 40 మంది రచయితలను ఈ సందర్భంగా పరిషత్తు తరపున ప్రధాన కార్యదర్శి చెన్నయ్య జ్ఞాపిక, పుస్తక ప్రతితో సత్కరించారు.



## పరిగి పురపాలక సంఘం డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం పరిగి పట్టణాన్ని కాపాడుకుందాం పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 1: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య, పురపాలక శాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా పరిగి పురపాలక సంఘ పరిధిలో గల ఒకటో వార్డులో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న పురపాలక చైర్మన్ అశోక్ కుమార్ కమిషనర్ వెంకటయ్య కౌన్సిలర్ వాసియ తబ్బుసుమ్ మౌలానా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం డెంగ్యూని తరిమికొడదాం ... డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం పరిగి పట్టణాన్ని పరిశుభ్రంగా కాపాడుకుందాం ... దోమలు, కీటకాలను యాంటీ లావ్వ , మరియు బ్లీచింగ్ పౌడర్ ద్వారా పురాతన పరికరాలలో నీటి నిల్వ ఉండే ప్రదేశాలలో స్ప్రే ద్వారా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పురపాలక అధికారులు ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

## కేంద్ర బీజేపీ విధానాలను నివారించి, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తాం.

తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి : జులై 10న కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయండి. మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత పదేళ్లుగా సాగించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సోమవారం మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగారని గుర్తుచేశారు. నేషనల్ మనిటైజేశన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడంలోనే కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలో బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలం వేయడమే నిదర్శనమన్నారు. దుర్మార్గంగా కార్మికులను బలిపశువులు చేస్తూ లేబర్ కోడ్ లను అమలు చేస్తాం అన్నడమే నిధర్శం అన్నారు. కనీస వేతనం 26000 ల అమలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం, కార్మికుల సమ్యలపై కనీసం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలకు అనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓ లను విడుదల చేసిందని, జీ ఓ లో కనీసం ఒక పైన కూడా వేతనం పెంచలేదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్మికుల కోర్కెలు దినం జులై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రాములు, అశోక్, శంకరయ్య, సంగీత, అనిత, నర్సింలు, దేవయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిలు చెల్లించండి

**- నీల నాగరాజ్ ముదిరాజ్**
**- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**



కామారెడ్డి పట్టణం, జులై 21 (తెలంగాణ కెరటం): జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు సర్కార్ సుమారు 5 వేళ కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.గత ప్రభుత్వం 4 సంవత్సరాల నుంచి ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,ఎప్పుడు బకాయిలు రిలీజ్ చేస్తారోనని ఎదురు చూశారని అన్నారు.ఫీజు బకాయిలు విడుదల చేయక పోవడం వల్ల బడుగు,బలహీన వర్గాలు విద్యార్థులు పరీక్షల సమయంలో,అలాగే సర్టిఫికేట్ ల విషయంలో తీవ్ర ఆందోళన లకు గురయ్యారన్నారు. ముఖ్యంగా బీసీ విద్యార్థులకు ర్యాంకింగులతో సంబంధం లేకుండా పూర్తిగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని,లేని పక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, రాజేందర్,ప్రశాంత్, ఆత్మరాం,శివ, మోహన్, శ్రీధర్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**- నల్లమల ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.**
**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంం సైదులు**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 1): భారత ప్రజాతంత్ర యువజన సమైక్య రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్య పై సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్. చేశారు. నిరుద్యోగ సమస్య అశ్వితంగా పరిష్కార మార్గాలు ప్రభుత్వం చూపాలని డిమాండ్. చేశారు. గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టు పెంచాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ఉన్నతమైన చదువులు చదివి పట్టాలు చేతులు తీసుకొని ఉపాధి కూలీలుగా మారుతున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు చూపాలని వారు అన్నారు.ప్రభుత్వాల పాలకుల వల్ల ఉన్నతమైన చదువులు చదివి గ్రామాలలో కూలీలుగా పట్టణాలలో గుమాస్తాలుగా, హమాలీ కార్మికులుగా, వ్యవసాయ కూలీలుగా, మారుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .దీనికి గత ప్రభుత్వాలే కారణమని వారు గుర్తు చేశారు గత ప్రభుత్వం టీఆర్ఎస్ సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాలు ఇవ్వలేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని వారు గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో యువతని వాడుకొని అయోమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పడేశాయని వారు గుర్తు చేశారు. రెండవసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి అందిస్తామని గద్దెనెక్కిన టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చెయ్యలేదని విమర్శించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలుచేసి నిరుద్యోగులకు శాశ్వితమైన పరిష్కారం చూపాల నీ వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షులు అనిల.మహేష్ కమిటీ సభ్యులు లక్ష్మణ్, సంతోష్ ,రాములు ,నవీన్లు యువకులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి..

**- ప్రజావాణికి వివిధ మండలాల నుండి పలు సమస్యలతో అర్జీలు..**



మేడ్చల్ మల్కాజిగిరి, జూలై 1 (తెలంగాణ కెరటం): రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు మన జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ప్రజావాణి మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, లా ఆఫీసర్ ప్రభావతితో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణి లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, మీ పరిధిలో పరిష్కరించలేని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఆన్ లైన్ లోనే దరఖాస్తుదారునికి వివరణ ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో (114) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రతి ఒక్కరు సమైక్యత భావం పెంపొందించాలి




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1: ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి ఏక్ గంట దేశ్ కో ఏక్ గంట దేహకు అని డాక్టర్ టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆకట్టుకున్న వివిధ దేశాల సంస్కృతి కార్యక్రమాలు.ప్రత్యేకంగా ఆకట్టుకున్న క్యాంపైర్ అట్టహాసంగా ముగిసిన జాతీయ సమైక్యత శిబిరం.దేశంలో ప్రతి ఒక్కరు సమైక్యత భావం పెంపొందించుకోవాలని. కోరారు. కామారెడ్డి లోని కళాభారతి వేదికగా యునైటెడ్ యూత్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత శిబిరం యొక్క ముగింపు సమావేశం ఆదివారం రాత్రి ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ టి వెంకటేశ్వర్ గారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు విద్యార్థిని విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి సమాజంలో ప్రజలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడే అనుభవాన్ని పొందడంతో, వారు మరింత ఆత్మవిశ్వాసంతో మరియు సంయమనంతో ఉంటారు, ఇతరులను ప్రేరేపించడానికి మరియు మార్గనిర్దేశం చేయడానికి అవసరమైన లక్షణాలు కలిగి సమర్థవంతమైన నాయకులు వారి దృష్టిని స్పష్టంగా వ్యక్తీకరించాలి మరియు ఇతరులను అనుసరించడానికి ప్రేరేపించాలి, దీనికి స్పష్టమైన కమ్యూనికేషన్ అవసరం అని పేర్కొన్నారు.అదే విధంగా ఏక్ గంట దేశ్ కో ఏక్ గంట దేహకు (ఒక గంట దేశానికి ఒక గంట మన దేహానికి సమయం కేటాయించాలని)అని పిలుపునిచ్చారు.దేశ ఐక్యతకు నిర్మాణానికి యువత కట్టుబడి ఉండాలని శిబిరం నిర్వాహకులు మహమ్మద్ అల్లావుద్దీన్ పేర్కొన్నారు.ఈనెల 21 నుండి ప్రారంభమైన ఏ శిబిరంలో 14 రాష్ట్రాలు నుండి 250 మంది యువతీ యువకులు శిబిరం సందర్భంగా యూత్ పార్లమెంట్ ,గ్రూప్ డైనమిక్స్, లాంగ్వేజ్ క్లాసెస్ ,టాలెంట్ ఎక్స్చేంజెస్ లాంటి పలు శిక్షణ కార్యక్రమాలు ఎంతో రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఈ శిబిరంలో ఉదయం ప్రతిరోజు యూత్ సాంగ్ ఆలపించిన తర్వాత పతాక వందనం తో పాటు యోగ నిర్వహించడం జరిగింది. అలాగే క్యాంపస్ లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. శ్రీనివాస్ సార్ మాట్లాడుతూ... దేశభక్తి, దేశ సేవ, దేశ నిర్మాణం అనే అంశాలను ప్రతిబింబించే విధంగా తయారుచేసిన పలు జానపద కళా రూపాలను విద్యార్థి వాలంటీర్లు ప్రదర్శించారని పేర్కొన్నారు.విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని తద్వారా దేశ నిర్మాణానికి పాటుపడాలని పూర్వ విద్యార్థి వాలంటీర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అల్లె శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలు నుంచి వచ్చిన విద్యార్థి వాలంటీర్ల నాయకులకు మెమొంటు తోపాటు శాల్వతో సత్కరించి మిగతా విద్యార్థిని విద్యార్థులందరికీ నేషనల్ లిమిటెడ్ ప్రాజెక్ట్ చైర్మన్ టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. తర్వాత వివిధ రాష్ట్రాల వారి వారి విభిన్న ఆచారాలను అనుగుణంగా సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

ఈ సంస్కృతి కార్యక్రమాలను అందరూ ఎంతో రెట్టింపు ఉత్సవంతో పాల్గొని తెలంగాణ నుంచి ఒక మంచి సద్భావన కలిగిన మెసేజ్ తీసుకువెళ్లి వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల విద్యార్థి వాలంటీర్ల నాయకులు తెలంగాణ నుండి మహమ్మద్ అల్లావుద్దీన్,నిహారిక,పరుశురాం, చందు,మక్సుద్,పవన్, రాజ్ కుమార్,కుల్దీవ్, దివ్య మానస, జెస్సికా, సాంచీ,జల్లే.యాకమూర్తి ఎన్. గణేష్ ,కే. మహేష్ ఈ. పవన్. అస్సాం నుండి కనిక హాజరిక, ఒడిస్సా నుండి గోవింద్, అమిత్ కోటే ,సాహిల్ యాదవ్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సుధాకర్ డాక్టర్ సుధీర్ మహమ్మద్ ఫిరోజ్, తదితులు పాల్గొన్నారు.

## బెజ్జంకి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా నారోజు శంకరాచారి




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 01 : మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా నారోజు శంకరాచారి, కార్యదర్శిగా బెజుగం విశ్వప్రసాద్, కోశాధికారిగా బోనాల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఉదయం లయన్ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఇన్స్టాలేషన్ ఆఫీసర్, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ మోర బద్రేశం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బెజ్జంకి లయన్స్ క్లబ్ కు అంతర్జాతీయ గుర్తింపు ఉందని, ఇలాంటి క్లబ్ కు అధ్యక్షుడు కావడం శంకరాచారి అదృష్టమని సేవలో ముందుకు వెళుతూ గత సంవత్సరం కంటే మెరుగైన సేవలు సమాజానికి అందించి లయన్స్ క్లబ్ ఇమేజ్ ని నాలుగు దిశల వ్యాప్తి చెందేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ పాస్ట్ చైర్పర్సన్ డాక్టర్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి, రీజనల్ చైర్పర్సన్ సత్యనారాయణ రావు, జోనల్ చైర్పర్సన్ బోయినపల్లి సరళ, పుల్లూరు ప్రభాకర్, నారెడ్డి సుదర్శన్ రెడ్డి , లచ్చిరెడ్డి, రవీంద్ర ప్రసాద్, మహేందర్ రెడ్డి, కే రాజయ్య, ఆర్పీ భరత్ సింగ్, కొండ శ్రీనివాస్, వెల్డి సత్యనారాయణ, డాక్టర్ జానకి రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇవ్వడం లేదని కార్మికుల ధర్నా

తెలంగాణ కెరాటం నర్సాపూర్ ఇన్చార్జి జులై 1: మెదక్ జిల్లా మాసాయిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలోని కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని గల్ఫ్ కోర్టు ముందు కార్మికులు తమకు ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. తమకు మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ సుమారు 100 మంది కార్మికులు గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. మూడు నెలలుగా జీతాలు లేక తాము చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా తమ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బిజెపి కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 1): నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నూతన భవన నిర్మాణానికి సోమవారం బిజెపి నేతలు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ జిల్లాలో బిజెపి బలోపేతానికి పార్టీ కార్యాలయం ఎంతో అవసరమని వారు అన్నారు. త్వరలోనే కార్యాలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని బిజెపి నేతలు అన్నారు.

# వనపర్తి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని సత్వరమే పరిష్కరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ గత వారంలో వచ్చిన 107 ఫిర్యాదులలో పరిష్కారం కానీ ఫిర్యాదులపై శాఖల వారీగా వివరణ అడిగారు. వచ్చిన ఫిర్యాదులకు రెండు రోజుల్లో పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలని పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయి.

### సీజనల్ వ్యాధుల పై అప్రమత్తత

వర్షాకాలం ప్రారంభం అయినందున జిల్లాలో డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా లైన్ డిపార్ట్మెంట్ లు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖ, విద్యా, వైద్య శాఖలు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వర్తిస్తే జిల్లాలో అంటూ వ్యాధులు రాకుండా చేసుకోవచ్చన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రత, పకడ్బందీగా చెత్త సేకరణ, డ్రెయిన్ లు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, నీటి నిలువ ఉండకుండా అవగాహన కల్పించడం జరగాలన్నారు. ప్రతి నెల 1,11,21 వ తేదీలలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ లను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం, ఎక్కడ నీటి కలుషితం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ, పాఠశాలల్లో పిల్లలు సరిగ్గా చేతులు కడుక్కొని భుజించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఆశా వర్కర్లు ఇంటింటి కి తిరిగి ఎక్కడైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని ప్రాథమిక వైద్యం అందించటం తో పాటు వాటి వివరాలు



పై అధికారులకు పంపించాలని సూచించారు. హై ఫివర్ కేసులను అన్నింటికీ రక్త నమూనాలు తీసి పరీక్షలు చేయించాలని ఎక్కడైనా డెంగ్యూ, మలేరియా, సెటీరియా కేసులు నమోదు అయితే నివేదికను కలెక్టర్ కు పంపించాలని సూచించారు.

అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో పిల్లలకు అనారోగ్యం వస్తే తక్షణ ఉపశమనానికి అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ముందుగానే సరఫరా చేయాలని వైద్య అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం .నగేష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్, మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, విద్య సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సాయమ్మ మరణించినందుకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో కుమ్మరి గేరి 4 వ వార్డుకు చెందిన గుణగంటి సాయమ్మ ఈరోజు మరణించడం జరిగింది ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, గుణగంటి తిరుపతయ్య, నాగయ్య,అందరు కలిసి మరణించిన గుణ గంటి సాయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

# లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూ చ తప్పకుండా పాటించాలని




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లే అవుట్ కమిటీ సమావేశమై కమిటీ ముందుకు వచ్చిన లేఔట్ల పై చర్చించారు లే అవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్ఠంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని అందువల్ల కమిటీ లో ఉన్న మున్సిపల్ శాఖతో పాటు, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్ ను పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందన్నారు. అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని, రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంభంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ రోజు కమిటీ ముందుకు నాలుగు లేఅవుట్ ల దరఖాస్తులు పరిశీలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, ఇరిగేషన్ అధికారి, లే అవుట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా సమర్థవంతమైన పాలనే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 1: సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఫస్ట్ ఫ్లోర్ ,సెకండ్ ఫ్లోర్లో తాగు నీటికొరకు ప్రభుత్వ అధికారులకు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు ఏ సమావేశంలో నైనా ప్లాస్టిక్ బాటిల్ వాటర్ నిషేధం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ ఆఫీస్ విధానం అమలు ఈ ఆఫీస్ ద్వారా అన్ని శాఖల ఫైల్స్ సర్క్యులేట్ కు ఆగస్టు- 15 డెడ్ లైన్ 3%తీ౨% జులై నుండి ఎంపిక చేయబడిన 16 శాఖల తో ఈ ఆఫీస్ ప్రారంభించబడుతుంది ఈ.ఆఫీస్ ద్వారా అన్ని వివిధ శాఖలకు సంబంధించి ఫైల్స్ పంపించాలి.మెదక్ జిల్లా సమర్థవంతమైన పాలనకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి అనంతరం అధికారులకు సమావేశం ద్వారా పలు ఆదేశాలు జారి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలంటే మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుక్షేత్రస్థాయిలో వారి వారి శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు అందించడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని,ఇందుకుగాను క్షేత్రస్థాయి అధికారులు సమయపాలన తప్పనిసరి అని డివిజనల్ స్థాయి,మండల స్థాయి అధికారులు మన పని విధానంపై ఆత్మ పరిశీలనచేసుకోవాలన్నారు క్షేత్రస్థాయి అధికారుల పర్యటనలుప్రత్యేకంగా ప్రొఫార్మా ఇవ్వడం జరుగుతుందని రేపు సాయంత్రం వరకు ఈ ప్రొఫార్మా నింపి అందించాలని చెప్పారు. క్షేత్రస్థాయి పర్యటన అధికారులు టూర్ డైరీ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు.చెప్పారు.ముఖ్యంగా ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో కనపడటం లేదని గుర్తించడంజరిగిందన్నారు.సోమవారం మినహా మిగతా రోజులన్నీ నేను క్షేత్రస్థాయి పర్యటనలోనే ఉంటానని ఏ ఒక్క అధికారి అయిన విధులు పట్ల అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోప్లాస్టిక్ రహితంగా మార్చేందుకుపగడ్బందీగా చర్యలు చేపట్టామని ఇందుకుగానువాటర్ బాటిల్స్ ద్వారానీటి సరఫరా చేయకుండా కలెక్టరేట్ లోనే ప్రత్యేక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సరఫరా చేసే విధంగాచర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ప్రతి కార్యాలయంలో ప్రత్యేకంగా కొనుగోలు చేసిన స్టీల్,గ్లాస్ వాటర్ బాటిల్స్ఉంచుకోవాలని వాటి ద్వారా వాటర్ ప్లాంట్ నుండి నీటిని తీసుకుని వెళ్లి సేవించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ఆఫీస్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు వివరించారు.ప్రతి ఫైలు కూడా ఈ ఆఫీస్ ద్వారా స్కాన్ చేసి భద్రపరచడమే కాకుండా నూతన ఫైల్స్ కూడా ఈ ఆఫీస్ ద్వారానే రావాలని నిబంధనలు విధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలోకలెక్టరేట్ ఏవో యూనస్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్,డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విజయలక్ష్మి,సంబంధిత అధికారులుపాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడుతున్న దోమ ఎస్ఐ






వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం పరిగి ప్రతినిధి 1: దోమ మండల్ పిఎస్ లో న్యాయస్థానమే తప్పుతో కొట్టిస్తున్న ఎస్ఐ కానిస్టేబుల్ చిన్న గొడవకు ఎదుటివారి దగ్గర డబ్బులు తీసుకొని అటెండ్ మోటార్ బుక్ చేయడం ఆవేదం వ్యక్తం చేసిన తెలంగాణ కెరటం జర్నలిస్టు మొన్నటికి మొన్న ఒక్కరోజు ప్రేమలో బలి కొన్నాడని తప్పుతో కొట్టిన ఎస్సై స్థానికంగా అక్కడున్న వాళ్ళు బెదిరించి వారిని చంపి చెట్టుకురేయడం జరిగింది డాక్టర్స్ పోలీస్ కనుసైకిలలో దోమ పోలీస్ స్టేషన్ లో కించపరుస్తూ కిరాతకంగా పాల్పడుతున్న ఎస్సై జంధర్ ఇది సరికాదని వివరిస్తున్న చట్టం తన పని తను చేస్తుంటది ఏదో ఒక రోజు టైము రావచ్చు అని ఆగ్రామ్ వ్యక్తం చేసిన తెలంగాణ కెరటం జర్నలిస్టుబోయిని చెన్నయ్య.

# ఎంపిటిసిల వీడుకోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 1): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల పదవి కాలం ముగియడంతో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులకు విడుకలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ప్రాదేశిక సభ్యులు తాము పదవిలో ఉన్నంతకాలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాదేశిక సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ప్రభుత్వ జూనియర్ కళాశాలల డిగ్రీ కళాశాలల సమస్యలను నెరవేరుస్తా

**– జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**







తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 1: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని మదునూరు మండలం పెద్ద ఎక్లారా గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం నాడు జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యందు గురుకుల పాఠశాల యందు జూనియర్ కళాశాల యందు డిగ్రీ కళాశాల యందు ఏమైనా సమస్యలు ఉన్నచో తన దృష్టికి తీసుకు వచ్చినచో సమస్యలను నెరవేరుస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు డిగ్రీ కళాశాలకు జూనియర్ కళాశాలకు గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు చేసి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నెరవేరుస్తానని ఆయన ఈ సమావేశంలో అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్య బోధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయులు సూచించారు.. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని అటు చదువుకున్న పాఠశాలకు, చదువు బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి సర్కిల్ టౌర్నీ విజేతగా "పురనిపెట్".





తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 1: నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం పురనిపెట్ గ్రామంలో గత వారం రోజుల నుండి ప్రారంభమైన డివిజన్ స్థాయి సర్కిల్ టోర్నమెంట్ లో 30 జట్లు పాల్గొనగా, ఇందులో మొదటి బహుమతిగా 8000/-.ద్వితీయ బహుమతిగా 4000/-నిర్వాహకులు నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన బాబాపూర్ జట్టు నిర్ణిత 6 ఓవర్లలో 65 రన్స్ చేయగా దానిని పురనిపెట్ టీం 5.3 ఓవర్లలో ఛేజించింది. మొదటి బహుమతి పొందిన పురనిపెట్ టీం కు బహుమతుల ప్రదానోత్సవనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దైడి.సురేష్, సుంకరి గాంధీ విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా దైడి.సురేష్ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని ఒడినవారు గెలుపుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని క్రీడలతో మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని దైడి.సురేష్ తెలిపారు.

ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా ముగించిన మనేజ్మెంట్ చరణ్, అజయ్, హరీష్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

# వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1: సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించారు. ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాంధు , మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాదులోని రవీంద్రభారతి లో లంబాడి హక్కుల పోరాట సమితి 28వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన జాతీయ గోర్ బంజారా







తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1: రవీంద్రభారతి లో లంబాడి హక్కుల పోరాట సమితి 28వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ గోర్ బంజారా సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ

# మెప్మా రివ్యూ మీటింగ్ తీసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1: 01-07-2024 కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మెప్మా ఆర్పి ల రివ్యూ మీటింగ్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రభుత్వ సర్వేలు మరియు సిజినల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని, మెప్మా మున్సిపల్ కి ఒక కుటుంబం లాంటిది కాబట్టి అందరూ ఆర్పీలు కలిసికట్టుగా పని చేసుకోవాలని మీకేమైనా సమస్యలు ఉంటే పిడి గారి దృష్టికి తీసుకెళ్లాలి అని చైర్పర్సన్ చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, మెప్మా పిడి. శ్రీధర్ రెడ్డి, డీఈవో.జీవిత,సి ఓ.అనసూయ, మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,01 : హైదరాబాద్ లోని డా.బి.అర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూకపల్లిలో డబల్ బెడ్ రూం ఇండ్ల విద్యుత్ పనుల కోసం నిదులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణములో బీద, బడుగు బలహీన, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి వర్గాల పేద ప్రజల కోసం నూకపల్లి గ్రామ పరిధిలో 4,520 ఇండ్లతో ఒక అర్బన్ హౌసింగ్ కాలనీ నిర్మాణము చేపట్టడము జరిగిందని, ఇందులో ఇంత వరకు 3,720 గృహలు పూర్తి చేయబడి లబ్ధిధారులకు కేటాయించడము జరిగిందని తెలిపారు. ఇంకా సుమారు 800 ఇండ్ల వరకు గృహములు నిర్మాణము పూర్తి దశలో వున్నాయని, ఇంత పెద్ద కాలనీలో ప్రజలకు ల%ొ

# ఓయూ.. అరకొరగా మూత్రశాలలు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ అధ్వానంగా మారింది. గతంలో సీ హాస్టల్లో ఫ్యాన్ ఊడి.. ఓ విద్యార్థిపై పడింది. లా కళాశాల విద్యార్థులుండే ఈ-1 హాస్టల్లో పైకప్పు పెచ్చులు ఎప్పుడు మీద పడతాయో అన్న పరిస్థితి ఉంది. ఈ-1, డీ హాస్టల్, ఎన్ఆర్ఎస్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపోయినన్ని లేవు. వసతిగృహాల్లోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. నాసిరకం భోజనంపై విద్యార్థులు తరచూ ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది.

# జీవో నెంబర్ 10 రద్దు చేసి అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

**- అంగన్వాడీ రాష్ట్ర నాయకురాలు సాయిశ్వరి**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,01 : అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి అధ్యక్షురాలు సాయిశ్వరి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం అంగన్వాడీ టీచర్స్ కు 02 లక్షలు, హెల్పర్స్ కు 01 లక్ష చెల్లించి, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 వేల మంది 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పని చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని గత ఏడాది సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 04 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేసినట్లు తెలిపారు. సమ్మె సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ కు 02 లక్షలు, హెల్పర్స్ కు 01 లక్ష పెంచుతామని, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ ఉద్యోగుల స్థితిగతులు, గత 24 రోజులు సమ్మె జరిగిన పరిస్థితి, సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి కూడా వివరంగా ఐసీడీఎస్ మంత్రి, ఐసీడీఎస్ రాష్ట్ర అధికారులను కలిసి ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పై అంశాలను పరిగణలోకి తీసుకోక పోవడం అన్యాయమని, పైగా రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా, ఏకపక్షంగా అతి తక్కువ డబ్బులు చెల్లించి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను జులై 04 తర్వాత ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 10 జారీ చేసిందని, దీని ప్రకారం టీచర్స్ కు 01 లక్ష, హెల్పర్స్ కు 50 వేలు ఇస్తామని నిర్ణయం చేసిందన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో 24 రోజులు నిరవధిక సమ్మె చేశామని, సమ్మె సందర్భంగా 2023 అక్టోబర్ 04,న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇతర హామీలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్స్ కు 02 లక్షలు, హెల్పర్స్ కు 01 లక్ష పెంచుతామని, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ హామీ ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రంలో నిరవధిక సమ్మెను విరమించగా, ఈ అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలించకుండా పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. పైగా అంగన్వాడీ ఉద్యోగులు వ్యతిరేకించిన పాత జీవో నెంబర్ 10 అమలు చేయాలని చూడటం అన్యాయమని అన్నారు. పాత జీవో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో సర్క్యులర్ ను జారీ చేసిందని, దీనిని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పోరాటాలు చేశారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం జూన్ 07,న ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ ఉద్యోగులు ధర్నా నిర్వహించిన అనంతరం ఐసిడిఎస్ డైరెక్టర్ తో చర్చలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డైరెక్టర్ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కోరుకుంటున్న విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, అంగన్ వాడీ ఉద్యోగులకు సానుకూలంగా ప్రభుత్వానికి ఫైల్ పెడతామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అంగన్వాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 17,న ఐసిడిఎస్ మంత్రి సీతక్క ను కలిసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని వినతి పత్రం అందజేయగా, అంగన్వాడి టీచర్స్ కు 02 లక్షలు, హెల్పర్స్ కు 01 లక్ష పెంచుతూ సంతకం చేశానని ఆమె తెలియజేసిందన్నారు. ఐసిడిఎస్ రాష్ట్ర అధికారులతో పాటు, మంత్రి కూడా సానుకూలంగా స్పందించడంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెరుగుతాయని, విఆర్ఎస్ సౌకర్యం వస్తుందని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న సందర్భంలో మళ్లీ పాత జీవో ప్రకారం డబ్బులు ఇస్తామని, జూలై 01 నుండి డ్యూటీ కి రావద్దని నిర్ణయం చేయడం అంటే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను మోసం చేయడం తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. పై అంశాలు పరిశీలించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కలిగించే జీవో నెంబర్ 10 ని రద్దు చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 02 లక్షలు, హెల్పర్స్ కు 01 లక్ష పెంచుతూ కొత్త జీవో ను జారీ చేయాలని కోరారు.

# గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చి బలోపేతం చేస్తేనే సార్థకత ఉంటుంది.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 1): ప్రజాస్వామ్యంలో గ్రామపంచాయతీ , మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చి బలోపేతం చేస్తేనే వాటికి సార్థకత ఉంటుంది. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని డీ.కే.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వ సభ సభ్యుల వీడ్కోలు సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో జిల్లా పరిషత్తు నిధులు లేకుండానే కొనసాగిందని, పేద ప్రజలకు సేవ చేయాలన్న తపనతో సభ్యులు ఉన్న నిధులు, అధికారాలు లేకుండానే ఈ ఐదు సంవత్సరాల కాలం ముగిసిపోయిందని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలతో ఎన్నుకున్న వ్యవస్థలు కీలకంగా పని చేయాలంటే అందుకు తగ్గట్లేదు అధికారాలు ,నిధులు ఉండాలని , ప్రజా ప్రభుత్వంలో ఇవి ఉండేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కేరళ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టంగా కొనసాగుతుందని, గ్రామంలో పేదలకు ఎవరికైనా ఇల్లు లేకుంటే గ్రామపంచాయతీ ద్వారా ఇల్లు నిర్మించి నెలసరి ఈ యం.ఐ.లను గ్రామపంచాయతీ చెల్లిస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన అందించే విధంగా ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు.

ఈ ప్రభుత్వంలో పారదర్శకత, అవినీతి రహితంగా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి చెప్పారు. ప్రజాస్వామ్యంలో గ్రామపంచాయతీ , మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చి బలోపేతం చేస్తేనే వాటికి సార్థకత ఉంటుంది. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని తద్వారా తిరిగి ప్రజలకు సేవ చేసే భాగ్యం లభిస్తుందని మంత్రిగారు ఆకాంక్షించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఎంపీటీసీలు, జడ్పిటిసి లకు అత్యంత గౌరవ మర్యాదలు , ప్రజా ప్రతినిధులకు నిధులు ఇచ్చే విధంగా చూస్తామని, నల్లమల్లను టూరిజం హబ్బుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా చూస్తామని చెప్పారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలు జడ్పిటిసి లకు సముచిత స్థానం, గౌరవ మర్యాదలు ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు గౌరవ మర్యాదలు నిధులు కేటాయించేలా అసెంబ్లీలో చర్చిస్తామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ చిన్న వయసులోనే జెడ్పీ చైర్పర్సన్ గా సేవ చేసే భాగ్యాన్ని ఇచ్చిన ఊరుకొండ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాలన సజావుగా అందించేందుకు సహకరించిన జడ్పిటిసి లకు ధన్యవాదాలు తెలియజేశారు .జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో అలాంటి తప్పు జరగకుండా చూడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు తమ పదవీకాలంలోనే నూతన జడ్పీ ఆఫీస్ కి శంకుస్థాపన చేయాలని, జడ్పిటిసి లకు ఎంపీటీసీలకు ప్రత్యేక ఛాంబర్స్ ఏర్పాటు చేయాలని మంత్రిని ,శాసనసభ్యులను కోరారు. అనంతరం జడ్పిటిసి సభ్యులకు ఎంపీపీ సభ్యులకు మంత్రిగారు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి జడ్పీ వైస్ చైర్ పర్సన్ బాలాజీ సింగ్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లాలోని వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ పోషణకు కరువైన ఆటో డ్రైవర్ల బ్రతుకులు



తెలంగాణ కెరటం, జూలై 01, మందమర్రి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన మహిళలకు ఫ్రీ బస్సు ఎఫెక్ట్ తో కుటుంబ పోషణ కరువైందని ఆటో ఓనర్స్,డ్రైవర్లు కుటుంబాలు వాపోతున్నారు. స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయిలు, ఫైనాన్స్ లు, కట్టలేక పోతున్నామని, కుటుంబాన్ని పోషించుకోలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఆటో లకు ఫైనాన్స్ లు కట్టుకోలేక లాక్కెళ్తున్నారని,మహిళలు ఫ్రీగా బస్సులలో ప్రయాణం చేయడంతో ప్రజలు ఆటోలో ప్రయాణం చేయడం లేదని మా బ్రతుకులు అంధకారంలో మునిగి తెలుతున్నాయని ఉదయం లేచిన దగ్గరనుండి సాయంత్రం వరకు గిరాకీలు లేక డిజిల్ ఖర్చులు కూడా రాలేని పరిస్థితులు ఉన్నాయని, ఆరు నెలలు కావచ్చిన ప్రభుత్వం న్యాయం చేస్తలేదని బాధతో దుఃకిస్తూన్నారు. రాష్టం లోని ప్రతి ఒక్క బిసినెస్ కి నష్టం లేకుండా సుఖసంతోషాలతో కొనసాగుతున్నాయని,ఆటో డ్రైవర్లు ఎం పాపం చేశారాని మాకు ఈ శిక్ష,ఈ ఫ్రీ బస్సు ప్రయాణం ఇలాగే కొనసాగుతే పిల్లలకు తిండి దొరకలేని పరిస్థితి ఏర్పడి చనిపోయే విధంగా ఉంటుందని, ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆటో డ్రైవర్ల కష్టాలు గుర్తించి వెంటనే సమస్యను పరిష్కారం చేసి న్యాయం చేయాలని ఆటోలపై బ్రతికే కుటుంబాలు చేతులెత్తి కోరుతున్నాయి.

# నగేష్ షట్కార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 1 : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం దుద్దకొండ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మాలి పటేల్ శివకుమార్ జన్మదిన వేడుకల్లో నగేష్ షట్కార్ మరియు నాగలగిద్ద మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్. మనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్. ఉమ్మడి మండలం.పిఎసిఎస్ చైర్మన్ సంగమేశ్వర పటేల్. సంతోష్ పటేల్.సంగమేష్ కొండల్ రెడ్డి. ఖలీద్ సంజీవరెడ్డి. మారుతి నాయక్. సమక్షంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,01 : డాక్టర్ బిదన్ చంద్ర రాయ్ జ్ఞాపకంగా జరుపుకొనే నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోటి నవదుర్గ క్లబ్ ల ఆధ్వర్యంలో పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్ గొప్పతనం, ఆయన సేవా భావం గురించి తలుచుకొని ఘనంగా నివాళులు అర్పించారు. లయన్స్ క్లబ్ కోరుట్ల, కోటీ నవదుర్గ అధ్యక్షులు కుందారపు మహేందర్, పొతని శ్రీలత, కార్యదర్శులు శ్రీగద్దె నరేంద్ర, పొలస గీత రాణి, కోశాధికారి కొమ్ముల జగపతి రెడ్డి, రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్ కుమార్, జోన్ చైర్మన్ అడేపు కమల అధ్వర్యంలో డాక్టర్ గంద్ర దిలీప్ రావు, డాక్టర్ అనూప్ రావు, డాక్టర్ స్వీటీ అనూప్ రావు, డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కటుకం జగదీశ్వర్, డాక్టర్ గంద్ర అన్వేష్, డాక్టర్ శృతి, డాక్టర్ పెండ్యాల రమేష్, డాక్టర్ జ్యోష్ణ, డాక్టర్ ముక్క ఇంద్ర నీల్, డాక్టర్ గీత, డాక్టర్ పసునూరి మనోజ్ కుమార్, డాక్టర్ విజయ శ్రీ, డాక్టర్ ఒడ్నాల నరేష్, డాక్టర్ అడేపు అనురాగ్, డాక్టర్ హర్షితలను ఘనంగా సన్మానించారు. అనంతరం పోస్టల్ డే సందర్భంగా పోస్ట్ మెన్ లు భోగ రాజేంద్రప్రసాద్, నారాయణ, గంగాధర్, శ్రీకాంత్ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్లు గుంటుక చంద్ర ప్రకాశ్, అడెపు మధు, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, ఎలిమిళ్ళ ఉషా కిరణ్, గుంటుక సురేష్, వనపర్తి చంద్రమోహన్, రమ్య, కొండబత్తిని క్రిష్ణ ప్రసాద్, గుంటుక మహేశ్, కొమ్ముల జీవన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్, పడాల నారాయణ గౌడ్, వెంకట్రాములు, గుణాకర్ రెడ్డి, రామ్ నారాయణ్, చౌకి రమేష్, తుమ్మనపెల్లి సత్యనారాయణ, కొత్త విద్యాసాగర్, గంగుల రాజశేఖర్, తునికి రాజేష్, గోనే అనిల్, కోరుట్ల కోటి నవ దుర్గ లయన్స్ క్లబ్ తరపున అల్లాడి శోభ, వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, గుంటుక వందన, కొత్త లౌక్య తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇంచార్జ్ జులై 1: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ప్రభుత్వ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణ ప్రభుత్వ కళాశాల యజమాన్యం మరియు విద్యార్థులు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీపీ వావి లాల నర్సింలు, వైస్ ఎంపీపీ రవి లక్ష్మి, అధికారులు, కళాశాల సిబ్బంది విద్యార్థులు బి ఆర్ యస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 1: అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోమిన్ పేట్ మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన %దీ%. పద్మకు చికిత్స నిమిత్తం (సీఎంర్ఫ్ ) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుటుంబ సభ్యులకు 2,10,000/- రూపాయల విలువ గల లోకల్ ని అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్

# నేడు మంత్రి సీతక్క నల్లమల లో పర్యటన



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 1): నేడు మంగళవారం ఉదయం 8:00గం.లకు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ సీతక్క మరియు డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నల్లమల్ల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపనలు చెయ్యటానికి వస్తున్నారని అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఉదయం: 8.00గం.లకు మన్ననూర్ ఫరెస్ట్ గెస్ట్ హౌస్ ఉదయం: 10.00గం.లకు తెలుగు పల్లి గ్రామం, ఉదయం: 10.30గం.కు ఎల్మపల్లి గ్రామం, ఉదయం: 11.00గం.లకు అమ్రాబాద్ గ్రామం, ఉదయం: 11.30గం.లకు రాయల గండి గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధిక కార్యక్రమాలకు శంకుస్థాపన చేయమన్నారని తెలిపారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా

- ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు.
- విరమణ చేసిన వారు సామాజిక సేవ చేయాలి
- రాయపోల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి: జూలై 1: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాను అందించడంతో పేద విద్యార్థులు ఎంమంది ఉన్నత మైన స్థానాలు అధిరోహిస్తున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మన భాస్కర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా నేడు ప్రభుత్వ పాఠశాలలలో వందశాతం ఉతీర్ణతను సాధిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవాగులైన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు మధ్యహ్నాభోజనంతో పాటు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తు పేద విద్యార్థులకు విద్యబోధన జరుగుతుందని ఇటీవల పదవ తరగతి పరీక్షలలో రాయపోల్ ముండల వ్యాప్తంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఆయా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల భోదన ఎంతో గొప్పదన్నారు. విద్యార్థులు చదువులో మంచిగా కష్టపడి చదువుకొని జిల్లాకు పాఠశాలలకు, తల్లిదండ్రులకు, గ్రామాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు రాయపోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్కర్ రెడ్డి విద్యార్థులకు అందించిన సేవలు ఎంతో గొప్ప అన్నారు కానీ ఆయన పదవి విరమణ రావడంతో ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని, పదవి విరమణ తర్వాత కుదా ఆయన సేవాలు అందించాలని ఆయన పేర్కొన్నారు ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమోత్తంరెడ్డి, మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యాయని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరడం దీనికి నిదర్శనం అని ఆయన అన్నారు నిరుపేదల కోసం ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్యను అందించడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ర్యాంకులు సాధించి ప్రభుత్వ శాఖలలో పొందారని ఆయన గుర్తు చేశారు ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి చేసిన సేవలు గొప్పవని పదవి విరమణ చేసిన తర్వాత కూడా విద్యార్థులకు ఆయన అండగా ఉండాలని ఆయన అన్నారు జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ప్రజాయిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి, మండల నాయకులు వెంకటేశ్వర శర్మ రవీందర్ రెడ్డి తెలంగాణ అమరవీరుల స్మారక రూపశిల్పి రమణారెడ్డి, ఎంపీడీవో బాలయ్య. ఎంఈఓ నర్సమ్మ ఎంఎన్ ఓ సత్యనారాయణరెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ ఎమ్మెల్యే చైర్మన్ లావణ్య, పీఆర్ టి యూ జిల్లా అధ్యక్షులు శశదర్ టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, బాంచంద్రం, కనుకయ్య, సీఆర్పీ కుమారస్వామి వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు దేవుళ్ళతో సమానం




రెడ్ క్రాస్ సొసైటీ మండల వైస్ చైర్మన్: బొడ్ల రాజు పిట్లం మండల కేంద్రంలోని సి హెచ్ సి సెంటర్లో సోమవారం నాడు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్లం మండల రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ బొడ్ల రాజు మాట్లాడుతూ వైద్యులు దేవులతో సమానమని వైద్య వృత్తి పవిత్రమైన వృత్తి అని ఆయన అన్నారు. వైద్య వృత్తి లోకి రావడం వారు చేసుకున్న పూర్వజన్మకృతం అని, వైద్యుల వల్ల ఎందరో రోగులు ప్రాణాలు కాపాడుకుంటున్నారని అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు అందిస్తున్న సేవలు కృషి మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మరి గల వేణు, కిషన్, పుట్నాల లక్ష్మీనారాయణ, ద న్నారపు సంతోష్, రమణ గౌడ్, బెజుగం శేఖర్, బెజుగం రాజు, పడిగెల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి డిఎస్ కు నివాళులు అర్పించిన కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,01 : కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కు సోమవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా నివాళులు అర్పించారు. డిఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, మచ్చ కవిత, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, ఎం.ఏ నయిం, మ్యాకల నర్సయ్య, చిటిమెల్లి రంజిత్, దండవేని వెంకట్, ఏలేటి మహిపాల్ రెడ్డి, శ్రీరాముల అమరేందర్, ఎం.డి రిజ్వాన్, నేమూరి భూమయ్య, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, చింత రూపాలత, చింత అశోక్, చిట్యాల లక్ష్మీనారాయణ, ఎలిశెట్టి గంగారెడ్డి, పసుల కృష్ణప్రసాద్, తెడ్డు విజయ్, ముల్క ప్రసాద్, ఎం.డి జబ్బార్, ఎం.డి యాకుబ్, కట్కమ్ దివాకర్, గడేల అశోక్, శ్రీకాంత్, సోహైల్, ఏలాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net